# S.Ch.V.P.M.R.Govt Degree College

Ganapavaram, WestGodavari district, A.P. 534198




&

**D.R.G. Government Degree College**

...50 Years of Academic Excellence

Tadepalligudem-534166, West Godavari, A.P.

Reaccredited by NAAC with 'B' Grade

AFFILIATED TO ADI KAVI NANNAYA UNIVERSITY

# తొలకరి

# E-magazine

## DEPARTMENT OF TELUGU

## JULY – 2022



తొలకరి వాన చినుకు మనసుని స్పృశించిన వేళ

మదిలో కవితా భావాంకురాలు మొలకెత్తినవేళ

నింగి చుక్క నేలను మెరిపించి మురిపించిన వేళ

విద్యాకుసుమాల్లో జ్ఞాన సువాసనలు పరిమలించిన వేళ

ఇదిగో !

తొలకరి పలకరింపు.

# Editorial Board


## Cheif Editors

Dr.M.Syam Bab

Sri.P.Madhuraju

## Editors

Dr.S.Goplaiah

Dr.G.Venkataramana

## Sub Editors

Peethala Sathya

Alekhya

Sumathi

Angel

Kirla Pallavi

Kakanjali

Sharon Keerthana

Dayamani

Jyothi

Maheswari

K renuka

K hemalatha

Vijaya Jyothikana

Kanjali

Jyotshansri

Siri

## నవ్య ఇగుళ్ళు



కళాశాల విద్యార్థుల్లో ఉన్న అంతర్గత శక్తుల్ని వెలికితీసి వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే కార్యక్రమాలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కేవలం పుస్తకం చదవడం, పరీక్షలు రాయడం విద్య కాదు.నాలుగు గోడల మధ్య కూర్చోపెట్టి పాఠం చెప్పడమే విద్య కాదు

విద్య విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి తోడ్పడాలి.

మానసిక, శారీరక వికాసానికి ఊతం కావాలి. సృజనాత్మకతను వెలికి తీయాలి.

విద్యార్థుల సొంత ఆలోచనలుకు అవకాశం ఇవ్వాలి.

సాంకేతికతను ఉపయోగించి ప్రపంచపటం పై రెపరెపలాడేలా ముందుకు తీసుకెళ్లాలి. ఆ దిశగా ఆలోచన చేస్తూ ఈ రెండు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు విద్యార్థుల రచనలతో ఈ మ్యాగజైన్ తీసుకురావడం గొప్ప పరిణామం.

ఇలాంటి కార్యక్రమాలు ఇంకా కొనసాగాలి. ఇతర కళాశాలల రచనలు కూడా పంపుతూ ప్రతినెలా ఇలా ముందుకు రావాలని ఆకాంక్షిస్తున్నాను.

సిహెచ్.కృష్ణ
రీజినల్ జాయింట్ డైరెక్టర్
రాజమహేంద్రవరం

## ఆకాశపుటంచులు చూసే సాహసం



డిగ్రీ స్థాయి విద్యార్థిని ,విద్యార్థుల సృజనాత్మకకతను వెలికి తీస్తూ ఈ – మ్యాగజైన్ తీసుకురావడాన్ని మనఃపూర్తిగా అభినందింస్తున్నాను. సాహిత్యం మనుషులను సంస్కార వంతుల్ని చేస్తుంది. ఉన్నతీకరిస్తుంది. ఈ పత్రికలో సాహిత్యం, విజ్ఞానం,వినోదం ఇలా అన్ని రకాల ప్రయోజన కరమైన రచనలు ఉన్నాయి.

కథలు,కవిత్వం, వ్యాసాలు, పోటీపరీక్షల అంశాలు విద్యార్థులకు చాలా ఉపయోగకరం గా ఉంటాయి. ఇతర సబ్జక్ట్స్ అధ్యాపకులు కూడా తమ తమ పరిధుల్లో వ్యాసాలు పంపితే ప్రచురణకు తీసుకుంటాము. ఇది మొదట ప్రయత్నం. అందరూ ఆదరించాలని, మా విద్యార్థుల్ని అభినందిస్తారని కోరుకుంటున్నాను.

డాక్టర్ ఎం. శ్యామ్ బాబ్ ,ప్రిన్సిపాల్
DRG ప్రభుత్వ డిగ్రీ కళాశాల
తాడేపల్లిగూడెం

## అభినందనలు



అవగాహన ఒప్పందం ( MoU–Memorandum of understanding) లో భాగంగా శ్రీ చింతలపాటి వర ప్రసాదమూర్తి రాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని తెలుగు శాఖ , DRG ప్రభుత్వ డిగ్రీ కళాశాల తాడేపల్లి గూడెంలోని తెలుగు శాఖలు కలిసి ఈ ఈ–మాగజైన్ తీసుకురావడం అభినందనీయం. ఇందులో విద్యార్థులు , ఫ్యాకల్టీ మెంబర్స్ అందరూ కలసి తమ రచనలని రాయటం జరిగింది.సాహిత్య ,సామాజిక ,ఆర్థికవిషయాలను, పోటీ పరీక్షలకు ఉపయోగపడే అంశాలను కూడా రాయడం జరిగింది.

భవిష్యత్తులో ఇంకా అనేక మంది డిగ్రీ కళాశాలల అధ్యాపకులు , విద్యార్థులుఅందరూ కలసి ఈ మాగజైన్ని ఇంకా బాగా తీసుకురావాలనీ , ఈ పని పదిమందికి ఉపయోగకరంగా ఉండాలని కోరుకుంటూ , మరోసారి అధ్యాపకులకు , విద్యార్థులకు నా అభినందనలను, శుభాశీస్సులను తెలియజేస్తున్నాను.

శ్రీ.పి.మధురాజు I/C ప్రిన్సిపాల్
S.Ch.V.P.M.R .ప్రభుత్వ డిగ్రీ కళాశాల
గణపవరం ఏలూరు జిల్లా ఆంధ్ర ప్రదేశ్.

## ఎలక్ట్రానిక్ చదువుల సవ్వడి



సమాజంలో నేడు శాస్త్ర సాంకేతికత అన్నీ రంగాల్లో రాకెట్ వేగంతో ముందుకు దూసుకుపోతోంది. అందుకు సాహిత్యరంగం కూడామినహాయింపేమీ కాదు.ప్రతివారి చేతిలో పుస్తకం హస్తభూషణం లాగా చరవాణి చర కంకణ భూషణముగా తయారయ్యింది. దీనికి కారణలనేకం. అయితే దీన్ని విద్యాపరంగా విద్యార్థులు ఎలా వాడుతున్నారనేది ఆలోచించాల్సిన విషయం. ఇది తొలి ప్రయత్నం కాబట్టి పెద్దలు ,విజ్ఞులు ,పండితులు తమ సూచనలను సలహాలను ఇస్తే తప్పకుండా వీటిని పరిగణనలోకి తెసుకొంటాం.

డా.గుండ్లూరు వెంకటరమణ
తెలుగు శాఖాధ్యక్షులు
S.Ch.VPMR ప్రభుత్వ డిగ్రీ కళాశాల, గణపవరం
ఏలూరు జిల్లా ఆంధ్ర ప్రదేశ్ .

## కదలిక కోసం



ఈ తరం సాహిత్యానికి చాలా దూరం అయ్యింది. కథలు ,కవిత్వం చదివే అవకాశం ఉన్నా వాళ్ళు ఎందుకో దృష్టి పెట్టడం లేదు. ఐతే భాషను బోధించే అధ్యాపకులు గా ప్రయత్నం చేయక తప్పదు. సాహిత్యాన్ని అందించే ప్రయత్నం జరగాలి. అలా పాఠం చెప్పి వదిలేయకుండా , వారి ఆలోచనలను కదిలించాలి. ఓ పాట కావొచ్చు, గేయం కావొచ్చు, కవిత కావచ్చు , విద్యార్థుల్లోకి పంపగలగాలి. చలనం కలిగించాలి. అలాంటి ఒక చిన్న ప్రయత్నం ఇది. ఈ ప్రయాణంలో చెయ్యి తో పాటూ , హృదయం కూడా ఇచ్చిన మిత్రులు వెంకట రమణ గారికి ధన్యవాదాలు.

డా.యస్.గోపాలయ్య
తెలుగు శాఖాధ్యక్షులు
DRG ప్రభుత్వ డిగ్రీ కళాశాల తాడేపల్లిగూడెం
ఏలూరు జిల్లా ఆంధ్ర ప్రదేశ్ .

## INDEX/ విషయ సూచిక

విషయం పేజీ నెం
ఎడిటోరియల్ బోర్డు 3
నవ్య ఇగుళ్ళు 4
ఆకాశపుటంచులు చూసే సాహసం 5
అభినందనలు 5
ఎలక్ట్రానిక్ చదువుల సవ్వడి 6
కదలిక కోసం 6
విషయ సూచిక 7
మొదటిసారి –ఎం.సత్యానారాయణ 8
నా దేశం– జి. రాము 8
నాన్న –Ch. దుర్గా భవాని 8
అద్వితీయం–తిలక్ సేకరణ గోపాలయ్య 8
బద్నామ్– ఆశారాజు 9
గీతల్లేని లోకం –డా సుంకర గోపాలయ్య 9
జెనరల్ నాలెడ్జ్ పవన్ కిశోర్ 10
వసుంధరా దేవి కథలు ఒక పరిచయం– టి.రజిత 10
భీష్ముడు –పీతల సత్య 12
వేదవ్యాసుడు –S. అలేఖ్య 14
సత్యవతి – ఆర్.ఎన్.వి. సాయి సుమతి 16
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల
పాఠ్య పుస్తకాలలో బాలసాహిత్యం— ప్రాధాన్యం
–డాక్టర్ సుంకర గోపాలయ్య 17
నేనూ... నా కథ...– సౌజన్య 20
నేను–నా జ్ఞాపకాలు – సరిపల్లి మౌనిక 23
నా జీవిత కథ – సాయి మేఘన 24
నా అంతరంగం రమాదేవి 27
అల్లూరి సీతారామ రాజు జయంతి సేకరణ– కనకాంజలి 28
సినారెజయంతి – సేకరణ :సిరి 29
రావిశాస్త్రి జయంతి సేకరణ: జ్యోత్స్న 30
గుర్రం జాషువా వర్ధంతి సేకరణ: డి.దయామణి 32
తాతకో నూలుపోగు కవితో కాసేపు ముఖా ముఖిడా. బండారు ప్రసాదమూర్తి 33
అల్లూరి సీతారామ రాజు, సినారె, రావిశాస్త్రి చిత్రపటాలు 34

## మొదటిసారి

ఈ భూమ్మీద
మొట్ట మొదటి వాన ఎప్పుడు కురిసి ఉంటుంది
ఎప్పుడు మొదటి మొక్క మొలచి ఉంటుంది

గూడు కట్టి ఎగిరిన
మొదటి పక్షి ఏదో

ఉదయించిన సూరీడు
మొదట సారి ఎవర్ని తాకిఉంటాడు

మొదట కురిసినవానకి
తడిచిన మనిషెవరు

రాత్రి పూట వెలిగిన ఆకాశాన్ని చూసి
మురిసిన క్షణాలెవరివి

ఎం.సత్యానారాయణ బి.ఎ.రెండవ సంవత్సరం
డి.ఆర్ జి కళాశాల,తాడేపల్లిగూడెం

## నా దేశం

భారతదేశం నాదేశం
నాదేశం నా ప్రాణం
పాడిపంటల నిలయం
ప్రేమ శాంతికి ఆలయం

భారతదేశం నాదేశం
స్వచ్ఛ భారత మన లక్ష్యం
స్వేచ్ఛా భారత మన గమ్యం

## అద్వితీయం–తిలక్

నా మీద నీ చూపు చీకట్లు ముసురుకుని
నీ మీద నా రూపు వెన్నెలలు పరచుకుని
నా కలలనీ పెన్నెరుల అలలొక్కపరి పొంగి
నీ కనుల నా కాంక్షలా సజ్య ధనువులై
నా గుండె నీ పాట బాడబమ్మై రేగి

వద్దు కులమతాలు
వద్దు ప్రాంత బేధాలు
మనమంతా ఒక్కటే
మానవత మన మతం
ప్రశాంత జీవితం మన అభిమతం

జి. రాము
బి ఎస్సి రెండవ సంవత్సరం
డి.ఆర్ జి తాడేపల్లిగూడెం

## నాన్న

నా చిరునవ్వు నాన్న
నా గెలుపు నాన్న
నా కలలను నిజం చేయడానికి
తన కలల్ని త్యాగం చేసే నాన్న

నా కష్టాన్ని ఛేదించి నాన్న
నా ఇష్టాన్ని మన్నించే నాన్న
నా గుండె ధైర్యం నాన్న
నాకు నాన్నంటే
ఆప్యాయత

నాన్నంటే
నిలువెత్తు మానవత్వం
నాన్న
నా సర్వస్వం

Ch. దుర్గా భవాని బి.ఏ మొదటి సంవత్సరం
డి .ఆర్.జి ప్రభుత్వ కళాశాలతాడేపల్లి గూడెం

నీ తనువు నా కౌగిలిని తటిద్గానమై సాగి
అటు కాలమిటు విశ్వమొక్క తృటిలో ఎదిగి,
ఇటు నా బ్రతుకు కొసల నీవు నీ బ్రతుకు మొదల నేను
నీవు నా ఆశ కవధివై నేను నీ స్త్రీత్వమున కాహుతినై
నా బ్రతుకు పచ్చనిగట్ల నీవు మిన్నాగువై చుట్టుకుని
నీ స్త్రీత్వంపు నెత్తుటిబొట్ల నేను ఎరుపెరుపు రూపమ్ము దాల్చుకుని
నీవీభీకరమధ్యాహ్నాఆతపమ్మునానాలోనిపురుషత్వమ్మువెదకికొని
నేనీశరత్పూర్ణిమలనీనగ్నలాలసనిమ్నగలనీదుకొని

ఓఋతురాజ్ఞినాతనువెల్లనీఅనుకూలపవనములువీచి
ఓసురవేణినీక్రతుహోమగుండముననాజీవితమునేవ్రేల్చి
నీలోకొాలదికొాలదినశించునాలోతరతరమ్ములవికసించి
నాలోఒదిగిఒదిగిఆక్రమించునీలోపలనేకదలిపునరుద్భవించి
ఇదిసృష్టి
ఇదిమిధస్సమాశ్లేషచరితతనుయష్టి
నేనొకపరమేష్టి
ఇదినీవుఇదినేను
ఇరువురముఒకటైనయానిమేషమ్ము
విశ్వరహస్యమ్ము --తిలక్ (1958)

బద్నామ్

యార్! యార్ ! మేరేయార్
మందుకొడుతున్నప్పుడూ
పేకాటఆడుతున్నప్పుడూ
కవిత్వంగురించిఆలోచించకు
కవిత్వంగురించిమాట్లాడకు
చాలామంది పెద్ద కవులు
మందుగొట్టిం తర్వాత కూడా కవిత్వం రాశారు
వాళ్ళుయోధులూ, యోగులూ
దేన్నైనా శాసించగలిగే శక్తిమంతులు
నువ్వేంటి పహిల్వాన్ !
నలుగుర్నితిట్టి, పదిమంది మీద ఏడ్చి
మూడులార్జు పెగ్గులులాగి, ఒకగ్లాసు పగలగొట్టి
బక్కెట్నిండా వాంతి చేసుకుంటావు

గీతల్లేని లోకం

రాజ్యాల మధ్య ఈసరిహద్దులేంటో
తెలియట్లేదు
గీతలు గీసి కంచెలు నాటి
ఏంతీసుకుపోతారో అర్థం కావట్లేదు
కట్టుకున్న బట్టలుతో సహా ఇక్కడే వదిలెళ్ళాలి కదా
అయినా ఆధిపత్య అభిజాత్యమేంటో తెలియట్లేదు
మట్టి కింద ఊపిరి పోసుకున్న విత్తనం విస్తరించి
కొమ్మలు కొమ్మలుగా చేరదీసినట్టు
మనిషి రక్తంలో కొమ్మలేందుకు లేవోజవాబు దొరకట్లేదు
గడ్డపలుగు తో తవ్వి తవ్వి ఊరిన ఊటబావి నీరు

కవిత్వం --
నీ ఇష్టమున్నట్టు వేసే పేకముక్క కాదు
కవిత్వంమరేమీకాదుమగడా !
మనిషి ! మనిషి ! మనిషి !
మనంమనుషులుకావడానికి
ఎన్నివిలువిద్యలునేర్చుకోవాలి !
ముసురు పడుతున్నప్పుడు గులాబి పువ్వును చూడు
మంచు కురుస్తున్నప్పుడు పచ్చని గరిక మెరుపును చూడు
ఉదయంపూటాసాయంత్రంపూటా
కిటికీఅద్దంమీదమారేరంగులుచూడు
చిన్నపిల్లాడిని
ముద్దుగా బెదిరిస్తున్న, టీచర్ప్రేమమయ ముఖం చూడు
రెండు చేతుల్ని వెనక్కిపెట్టుకుని
రోడ్డుమీద వెళ్తున్న, పెద్దమనిషి హుందాని చూడు
గుండెనెప్పుడూ
తడిగాఉంచుకోవాలి, చూపునెప్పుడూ
రంగుల్లోముంచిపెట్టాలి
కవిత్వం రాయడానికి గాయాన్ని కెలుక్కోవాలి
ఉపవాసాలుంటే కవిత్వం రాదు
ఆకలేసినప్పుడే గుండె మండుతుంది
కవిత్వమా
నన్నురక్షించు !
కవిత్వం రాసే నా మిత్రుల్ని రక్షించు ! – –

– ఆశారాజు

నిస్వార్థంగా దాహం తీర్చినట్టు
మనిషెందుకో నీటిచుక్క కావట్లేదు
పక్షులన్నీ హాయిగా ఎగిరే ఆకాశాన్ని
ఖండఖండాలు చేసి పంచుకోలేదు
చెట్టు చెట్టుకి జెండాలు కట్టి ఎగరేయలేదు
అడవిలో ఏ జంతువు
స్వతంత్రరాజ్య ప్రకటన చేయలేదు

ఏ చేప రాజై
సముద్రం మీద గోడలు కట్టి
ఆంక్షలు జారీ చేయలేదు
సకల చరా చరా సృష్టిలో
ఉన్నతుడుగా ప్రకటించుకున్న మానవుడు
ఇంత విధ్వంసకుడిగా ఎందుకైనట్టు?
ఎక్కడో ఓ చోట
ప్రపంచపటం రక్తసిక్తమౌతూనేఉంది
గుండెల్లో క్షిపణులు నింపుకున్నవాడు
చేతుల్ని లోపలకి నెట్టి
ప్రతీకార బాంబుల్నివిసురుతున్నాడు
గొడుగై చేరదీయాల్సిన వాడు
పిడుగై కాల్చడమేవిడ్డూరంగా ఉంది
గీతలు గీసుకున్నావ్ సరే
కొలతలు వేసుకున్నావ్ సరే
నీ హద్దుల్లో నువ్ ఉండటానికి మించిన
ప్రపంచ శాంతి ఏముంది?

డా.ఎస్ .గోపాలయ్య GDC తాడేపల్లిగూడెం

## జనరల్ నాలెడ్జ్ Kapa yuva pavan kishore 1st BA (HEP)

1.అరిస్టాటిల్ స్థాపించింది.
A.ఏకాడమీ B.లైసిమ్ C. చాల్సిల్ D.స్టాగిరా

2."దాస్ కేపిటల్" గ్రంధ రచయిత?
A.హాబ్స్ B.మిల్ C.ఏంజేల్స్ D.కార్ల్ మర్క్స్

3.జాతీయ ఏస్సి, ఎస్టి, కమిషన్ ఏర్పాటు చేసిన సంవత్సరం?
A.1990 B.1992 C.1996 D.1998

4.భారత నెపోలియన్ అని ఎవరిని పిలుస్తారు?
A.చంద్ర గుప్త B.స్కంద గుప్త C.సముద్ర గుప్త D.విక్రమదిత్య

5."నేనే రాజ్యాము" అని ప్రకటించినది ఎవరు?
A.ముసోలిని B.లాయిన్ -14 C.నెపోలియన్ D.హిట్లర్

6.గాధ సప్తపతి రచించినది ఎవరు?
A.హాలుడు B.మను C.కౌటిల్యుడు D.భానుడు

7.జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ ఉన్న ప్రదేశం?
A.న్యూ ఢిల్లీ B.బెంగుళూరు C.ముంబాయి D.హైదరాబాదు

8.సమాచార హక్కు చట్టం ఏర్పాటు చేసిన సంవత్సరం?
A.2004 B.2005 C.2009 D.2006

9.రాజానితి శాస్త్ర పితామహుడు అని ఎవరిని పిలుస్తారు?
A.హాబ్స్ B.అరిస్టాటిల్ C.రూసో D.లాక్

10.రాజ్యానికీ ఉండవలసీ లక్షణాలు?
A.ప్రాజాలు - ప్రభుత్వం B.ప్రదేశం C.ప్రైవసీ D.సార్వభోమాధికారం

Answers: 1.B 2.D 3.A 4.C 5.A 6.B 7.D 8.B 9.B 10.D

## 'వసుంధరా దేవి కథలు' ఒక పరిచయం

టి.రజిత, బిఏ తృతీయ సంవత్సరం,
ANR కళాశాల, గుడివాడ.

ఈ కథలు "ఆర్.వసుంధరా దేవి" గారిచే కథా స్రవంతి అను కథల పుస్తకంలో చాలా అద్భుతంగా ప్రచురింపబడ్డాయి. ఇందులో ఉన్న ప్రతి కదా కథలో ప్రతి పాత్రలో ఉన్న ప్రతి ఆలోచన నేటి సమాజ హావభావాలకు అనుగుణంగా ఉన్నాయి.

కథా సూచిక :1) చెరువు దగ్గర 2) పిచ్చి గీతలు 3) పెంజీకటి కవ్వల 4) జాన్ పాల్ చేసిన బీరువా కథ 5) షాకిరా 6) గుర్తు 7) మచ్చలు 8) త్రాగుబోతులు 9) మనిషి మనిష 10) బ్రతుకు తెరువు

★ చెరువు దగ్గర ★ చెరువు దగ్గర అనే కథలో చాలా పచ్చని పల్లె మనం చదువుతున్నప్పుడే మన కళ్ళముందు తేలియాడుతుంది. ఒక పచ్చని పల్లె. ఆ పల్లెలో ఒక చెరువు చెరువు ఒడ్డున గణేశుని గుడి, చెరువుకు అవతలి వైపు వరి పైర్లు. కళ్ళు మూసుకుని మనసులో ఈ పదాలు అనుకుంటే తప్పనిసరిగా మనం ఉండే ప్రపంచానికి దూరంగా వెళ్ళి పోతాము.

ఆ పల్లెలో ఏ మూల కి వెళ్తే ఏముందో, ఎటు వెళితే ఏం చూస్తామో సమస్తం తెలిసినవాడు లింగప్ప. చెరువుగట్టు కి కొంచెం కిందకి వచ్చి కూర్చోవడం అంటే సుశీలమ్మకి చాలా ఇష్టం. అలా అక్కడ ఆ చల్లని గాలి లో కూర్చుని ఆమె తనకి ఉన్న

కష్టాలు కొంతసేపు మమర్చిపోతుంది.కానీ అక్కడి నుండి ఒక్కసారిగా ఉన్న ఆలోచనలు అన్నీ ఒక్కసారిగా తన మెదడును తొలచి వేస్తాయి. ఆమె ఇంట్లో పనికి చేరిన లింగప్ప మంచి మాటకారి. సుశీలమ్మ లింగప్ప మంచి దోస్తులు అయిపోయారు.అతిగా ప్రసంగించేవారు అంటే సుశీలమ్మ భర్త గోపాలరావు గారికి ఇష్టం ఉండదు.దారిన పోయే ప్రతి వారిని కదిపి అవసరం లేకపోయినా వాళ్ళ ఇంటివిషయాలు తెలుసుకుని అడగకపోయినా సలహాలు ఇచ్చే పెద్దమనిషి లింగప్ప.

అది గమనించిన గోపాలరావు లింగప్పని పనిలో నుంచితీసివేద్దాంఅనుకునీ తన భార్య సుశీల కి ఆ విషయం చెబుతాడు. సుశీలమ్మ కి లింగప్ప ఇంట్లో ఉన్న పరిస్థితులు తెలుసు. లింగాప్ప పని చేస్తే తప్పా ఇంట్లో గడవని పరిస్థితి. ఎలాగో లింగప్ప సుశీలమ్మ మనసుకి దగ్గర అయిన మనిషి. తన పనిలో చేదోడు వాదోడుగా ఉంటూ చక్కగా మాట్లాడుతున్నాడు అని. ఆమె అతన్ని తీయవద్దు అని చెప్తుంది.

★ పెంజీకటి కవ్వల ★

తొలుత ఆ ఊరు చిన్నదే అయినా రెండు ఆర్ట్స్ కాలేజీలు, ఇంజనీరింగ్ కాలేజీ, చిన్నతరహా పరిశ్రమలు, వచ్చాక పల్లెల నుంచి వలస వచ్చే జనంతో అనేకమైన కాలనీలు పెంచుకుంటూ బాగా విస్తరించింది. ఆ కాలనీలో శ్రీనగర్ కాలనీ ముఖ్యమైనది. అందమైనది చెప్పుకోదగినది. ఊర్లో ఉండే సంపాదన పరులు నాలుగంకెల జీతాల వాళ్ళు అక్కడే ఉంటారు. అంత సంపాదన లేకపోయినా ఉన్నట్లు కనిపించాలనుకుంటున్నారు. రిటైర్ అయిన పెద్ద ఉద్యోగస్తులు కూడా అక్కడే ఉన్నారు. అక్కడుండే మేడలు మామూలు మనుషులు కట్టుకునే ఆశలమేడలు.

అక్కడ నివసించే సామాన్యుడు కోరుకునే కోరికలు కనే కలలనూ అంతే. విషయం అక్కడుండే వాళ్లకు తెలుసు. అందుకే ఇంకా ఎక్కువగా మనుషులు ఊహించుకునే స్వర్గంలోని దేవతల్లాగా ఉండటానికి సాయశక్తులా కృషి చేస్తారు.ఎటువంటి మనుషులు ఉండే చోట దేవలోకం కాకుండా ఎట్లా ఉంటుంది. అయితే దీనికి లోటుంది. ఆ కాలనీ వెనకనే దాని గోడల క్రిందనే ఆనుకుని ఉండే స్మశానమే ఆ లోటు. కాలనీ దాని వైపుకి త్రిప్పి ఉంటుంది. మొదటి వరుస ఇండ్లకు పెరటి వైపు వెళితే బాగా మంచి మొహాలు తగులుతాయి.

★ పిచ్చి గీతలు ★

మానవుడు తన జీవితంలో ఎన్నో కలలను కంటూ ఎవరినో కలవాలి అనుకుంటూ అన్ని స్థాయిలలో అన్ని చేయాలనుకుంటాడు. అయితే బ్రతుకు కోసం చేసే ఈ పోరాటం లో మానవుడు అనేక తప్పుఒప్పులు చేస్తూ ఉంటాడు అని చెప్పేదే ఈ పాఠం. మన దినచర్యలో భాగంగా ఎన్నోసార్లు ఒక విషయాన్ని గురించి అనుకుని మరో పని చేసి ఇంటికి తిరిగి వెళుతుంటాం.ఈ పిచ్చి గీతలు అనే పాఠం. వసుంధరాదేవి గారు చేతిలోన గీతలతో పోల్చారు. అంటే చేతిలోన ఉన్న రేఖలను నమ్ముకుని మనం ఎప్పుడూ జీవించకూడదనేది ఈ కథ సారాంశం.

★ బ్రతుకు తెరువు ★ ఉదయం పది గంటలైంది అంటూ మొదలైంది ఈ కథ. చైత్రమాసపు సూర్యుడు ఆటకాయతనంగా కొంచెం జోరు చూపిస్తున్నాడు. బయట వరండాలో పడుతున్న ఎండ చురుకుదనం వాకిట్లోంచి ముందు హాల్లోకి వచ్చి నన్ను చెమటలతో స్నానం చేయిస్తోంది. విసనకర్రతో విసురుకుంటూ కూర్చున్నాను.

వాకిట్లో ఎవరో నిలబడినట్లు తలెత్తి చూశాను.ఆ అమ్మాయి కనిపించింది. ఘరానా బిచ్చగాళ్ళు ట్రేడ్ మార్క్ అయినా నవ్వు మొహం నిండా అలుముకుని ఉన్నది. ఘరానా బిచ్చగాళ్ళు అంటే నాకు అస్సలు పడదు. మనల్ని మోసం చేసి అల్లించి బెల్లించి సంపాదించాలని చూస్తారు వాళ్లు. మోసపోవడం అంటే నాకు మహా మంట.ఇంతలోపలకి ఎందుకు వచ్చావ్? బయట ఉండి అడగరాదు! గద్దించాను. కోపడవద్దండీ.... ఏదో మేము బ్రాహ్మలం అన్నది. మేము కాదు. ఇక పో అన్నాను. నా తెలివికి నాకే నవ్వొచ్చింది.

★ మనిషి – మనిషి ★

డాక్టర్ నీలవేణి డ్యూటీ ముగించుకొని ఇంటికి వెళ్ళడానికి బయల్దేరుతుంది . నర్స్ శ్యామల ఆ రోజు ఆపరేషన్ చేయబడిన ఒక పేషెంట్ గురించి ఏమో అడుగుతుంది

నీలవేణి తల పైకెత్తి ప్రశ్నార్థకంగా చూస్తుంది. గుర్తుపడుతుంది. రాజశేఖరం.... డాక్టర్... చాలా కాలానికి కనిపించారు. పదిహేనేళ్లు ఎన్నో జ్ఞాపకాల నీడలు ఆమె ముఖంలో కనిపించాయి. క్షణంలో నిగ్రహించుకుంది. ఇప్పుడు ఎక్కడున్నారు? ఆమె స్వరంలో ఏ భయం లేదు. తెనాలిలో కమల నర్సింగ్ హోమ్. ఇద్దరూ అసిస్టెంట్స్ పెట్టుకున్నాను... నీవు ఇక్కడ ఉన్నట్లు నాకు తెలియదు. వచ్చాక తెలిసింది. నాకు చాలా సంతోషంగా ఉంది. ఏదో సంకోచం అడ్డుపడుతున్న ఆమెను చూచి సంతోషం స్పష్టంగానే కనిపిస్తున్నది. ఆమెలో తృప్తి రేఖా మాత్రంగా కదిలింది. అంతలోనే అనుమానం రేగింది. నిలువరించుకున్నది. పని మీద వచ్చారా అన్నది. అతను చిన్నబుచ్చుకున్నాడు. "నా మిస్సెస్ కి డెలివరీ టైం" సిజేరియన్ చేయాలంటుంది. బీ.పీ ఎనిమా కూడా ఉన్నాయి. చాలా బాధపడుతున్నది. నీవు వెంటనే వచ్చి ఉండాలని చెబుతుంది.అలా పదిహేనేళ్ళ క్రితం ఏర్పడిన స్నేహం ప్రేమ అన్నీ ఒక్కసారి కళ్ళముందు గిర్రున తిరుగుతాయి నీలవేనికీరాజశేఖరానికి.

## భీష్ముడు

పీతల సత్య , I బియస్సీ BZC
ప్రభుత్వ డిగ్రీ కళాశాల గణపవరం ఏలూరు జిల్లా

మాహభరతంలో శంతన మహారాజు పుత్రుడు భీష్ముడు . పూర్వనామం దేవపుత్రుడు . మహాభారతంలొ ఒక ప్రధానమైన శక్తివంతమైన పాత్ర చెప్పుకోదగినది భీష్ముడు గంగపుత్రుల కులపెద్ద.

**భీష్ముడి జననం:**

ఆయన అసలుపేరు దేవపుత్రుడు . ఆయన కారణజన్ముడు . అష్టవసువులలో ఒకడు . అష్టవసువులు అనగా దేవలోకంలో ఇంద్రునికి, విష్ణువుకు సహాయంగా వుండే శక్తివంతమైన దేవతలు . మహాభారతం ప్రకారం సాక్షాత్తూ బ్రహ్మ ప్రజాపతి పుత్రులు. ప్రకృతి తత్వానికి ప్రతీకలు. ధర, అనిల, అహ, ప్రత్యుష, ప్రభాస, సోమ , ధ్రువులు.

ఒకసారి వారు తమ భార్యలతో కలిసి వనవిహరం చేస్తుండగా అరణ్యంలో ఒక దివ్య తేజస్సు గల ఆవు కనిపిస్తుంది . అది వసిష్టుని ఆశ్రమంలో వుండే కామధేనువు. దానిని వారు దొంగతనంగా తీసుకుని వెళ్తారు. వసిష్ఠుడు తన దివ్య దృష్టిద్వారా జరిగింది గ్రహించి వారిని భూమిపై మానవులుగా జన్మించమని శపిస్తాడు వారు వసిష్టుని క్షమించమని వేడుకోగా సహాయం చేసిన ఏడుగురు వసువులు భూమిపై కొద్దిరోజులు మాత్రమే జీవిస్తారనికానీ కామధేనువుని తీసుకొని వెళ్ళిన అష్టమవసువు మాత్రం భూమిపై దీర్ఘకాలం ఉండక తప్పదని చెబుతాడు

వసువులు ఆ శాపం గురించి ఆలొచిస్తుండాగా గంగాదేవి వారి వద్దకు వస్తుంది . వారు ఆమెను మానవరూపం ధరించి ఎవరైనా రాజును వివాహమాడి తమకు జన్మనిచ్చి , పుట్టిన వెంటనే నదిలో పారవేయమని కోరతారు . గంగాదేవి అందుకు అంగీకరిస్తుంది.ఒకనాడు చంద్రవంశానికి చెందిన ప్రతీపుడు అనే మహారాజు గంగాదేవి అందమైన మానవకాంత రూపం ధరించివచ్చి ఆయన కుడితొడ మీద కూర్చుంటుంది. తనను మొహిస్తుందేమోనని ఆయన భాధపడి ఆమె ఎందుకలా కూర్చుందోనని అడుగుతాడు. సాధారణంగా కూతుర్లు, కోడళ్ళు మాత్రమే అలా కూర్చుంటారు . తనకు కుమారుడు కలిగితే అతన్ని పెళ్ళాడవచ్చుననీ సూచిస్తాడు. అది విని ఆమె అంతర్ధానమైపోతుంది

కొద్దికాలానికి ప్రతీపుడికి శంతనుడనే పుత్రుడు జన్మిస్తాడు . ఆయన ఒకసారి గంగానదీ తీరంలో విహరిస్తుండగా మానవ రూపంలో వున్న ఆమెను చూసి మొహిస్తాడు . శంతనుడు ఆమెను పెళ్ళి చేసుకోవాలంటే కొన్నిషరతులు విధిస్తుంది.దాని ప్రకారంవెళ్ళి తర్వాత ఆమె ఏంచేసినా శంతనుడు అందుకు అడ్డు చెప్పకూడదు . అధిక్షేపించకూడదు. అలా చేసిన పక్షంలో ఆమె అంతర్ధానమైపోతుంది శంతనడు అందుకు అంగీకరించి ఆమెను పెళ్ళి చేసుకుంటారు

కొద్ది కాలానికి వారికి ఒకరి తరువాత ఒకరు ఏడుగురు మగ సంతానం కలుగుతారు. అయితే ఆమె ఒక్కోబిడ్డ పుట్టిన వెంటనే నదిలో పారవేస్తూ వుంటుంది . ఆ ఏడుగురు విషయంలో ఎలాగోలా ఊరుకున్న శంతనుడు ఎనిమిదవ బిడ్డ విషయంలో మాత్రం ఆమెను వారిస్తాడు . ఆమె ఆ శిశువును శంతనుడికిచ్చి అంతర్ధానమైపోతుంది . ఆ కుమారుడే దేవపుత్రుడు .

జీవితకాలం భూమిమీద జీవించాలన్న శాపానికి గురైన అష్టమ వసువు . గంగాదేవి జన్మనిచ్చింది కాబట్టి గాంగేయుడు అని కూడా పిలవబడ్డాడు. శంతనుడి కుమారుడు కాబట్టి శాంతనవుడు అయ్యాడు

భీష్మప్రతిజ్ఞ:

సంసార జీవితంపైన కోరికతో తాను మోహించిన సత్యవతిని వివాహమాడాలని నిశ్చయించుకుని శంతనుడు సత్యవతి తల్లిదండ్రులను సంప్రదిస్తాడు. అప్పటికే భీష్ముడిని పుత్రుడిగా కలిగిన శంతనుడికి తమ కుమార్తెను ఇచ్చి వివాహం చేయటానికి వారు నిరాకరిస్తారు . దానితో మనస్తాపం చెందిన తన తండ్రికోరికను తెలుసుకుని తానే స్వయంగా తండ్రి వివాహం జరిపించడానికి సిద్ధమవుతాడు. భీష్ముడు ఈ వివాహం కోసం సత్యవతి తల్లిదండ్రులు పెట్టిన అన్నీ ఆంక్షలను అంగీకరించి, తాను రాజ్యాధికారం చేపట్టనని రాజ్యసంరక్షణ బాధ్యతను స్వీకరిస్తానని తనపుత్రులద్వారా ఎలాంటి అడ్డంకులు లేకుండా ఉండేందుకు , అస్సలు వివాహమే చేసుకోనని, భీష్మించి తనతండ్రికి సత్యవతితో వివాహం జరిపిస్తాడు. ఈ భీష్మ ప్రతినకుగాను అతడు భీష్ముడు అని ప్రసిద్ధుడయ్యాడు. తన వివాహం కోసం ఇంతటి త్యాగానికి సిద్ధపడిన పుత్రుని అభినందించి తాను ఎప్పుడు కోరుకుంటే అప్పుడు మరణం సంభవించే స్వచ్ఛంద మరణ వరాన్ని భీష్మునికి ప్రసాదిస్తాడు శంతనుడు. తన తండ్రికోసం అతను బ్రహ్మచారిగా వుంటానని ప్రతిజ్ఞ చేసిన గొప్పవాడు

కొన్నాళ్ళకి ,సంతనుడి చిత్రాంగదుడు విచిత్రవీర్యుడు అని ఇద్దరు కొడుకులు పుడతారు . వారు చిన్నగా వున్నప్పుడే శంతనుడు చనిపోతాడు . అప్పటినుంచి ఒకపక్క రాజ్యాన్ని పర్యవేక్షిస్తూ , తమ్ముల్లకు విద్యాబుద్ధులు నేర్పిస్తూ వుంటాడు భీష్ముడు. వారు పెరిగి పెద్దవారవుతారు. కానీ చిత్రాంగదుడు ఇతని లాగే చిత్రాంగదుడు అనే పేరుగల ఒక గంధర్వుని చేతిలో మరణిస్తాడు.తరువాత భీష్ముడు విచిత్రవీర్యుని రాజుగాచేసి అతనికి పెళ్లిచేయాలనుకుంటాడు

కాశీరాజు తన ముగ్గురి కూతుల్లు అయిన అంబ ,అంబికా,అంబాలికలకు స్వయంవరం ఏర్పాటు చేస్తాడు . అది విని భీష్ముడు అక్కడికి వెళ్ళి ఆముగ్గురిని తనరథంలోకి ఎక్కించుకుని హస్తినాపురానికి బయలుదేరుతాడు సాల్వుడనే రాజు ఇతన్ని వెంటాడి చాలా సేపు యుద్ధం చేస్తాడు . భీష్ముడు అతని రధాన్ని గుర్రాలను , సారధిని, నేలకూల్చి ,అతన్ని మాత్రం ప్రాణాలతో వదిలేస్తాడు.

వీరి ముగ్గురిని ఇచ్చి త్రవీర్యుడుకి పెళ్ళిచెయ్యడానికి అన్నీ సిద్ధం చేస్తుండగా , అంబ భీష్మునితో "నేను సాల్వరాజును వివాహం చేసుకుంటానని చెపుతుంది . భీష్ముడు అంబను సాల్వరాజు దగ్గరకు తీసుకువెలతాడు . భీష్ముడితో యుద్ధంలో ఓడిపోయినందువల్ల అంబను వివాహం చేసుకోనని చెప్తాడు. అంబ తనను వివాహంచేసుకోమ నికొరుతుంది . తన తండ్రికి ఇచ్చిన మాటకు లోబడి కుదరదని చెప్తాడు. అప్పుడు అంబ భీష్ముడి గురువయిన పరశురాముడిని ఆశ్రయిస్తుంది. అంబను వివాహం చేసుకోమని కోరతాడు భీష్ముడు నిరాకరిస్తాడు . అప్పుడు పరుశురాముడు కోపంతో భీష్ముడిని యుద్ధానికి పిలుస్తాడు.

వారిద్దరూ కురుక్షేత్రం అనే ప్రదేశానికి చేరి 22 రోజులుపాటు చాలా భయంకరమైన యుద్ధం చేస్తారు. గురు శిష్యులు కావడంవలన ఇద్దరికి ఒకే విధమైన అస్త్రశస్త్రాలు తెలియడంవలన ఇద్దరూ ఓడిపోరు. పరశురాముడు తన గండ్ర గొడ్డలిని ప్రయోగించగా, భీష్ముడు పరుశురాముడే అనుగ్రహించిన బ్రహ్మాస్త్రాన్ని ప్రయోగించాడు . రెండు ఢీ కొంటే జగత్ప్రలయం తప్పదని భూదేవి వేడుకొనగా ఇద్దరూ తమ అస్త్రాలను ఉపసంహరించుకున్నారు. గురువును మించిన శిష్యుడివయ్యా అంటూ పరుశురాముడు భీష్ముడిని ప్రశంసించాడు

పరుశురాముడు తపస్సు చేసుకొవడానికి వెళ్ళిపోతాడు . అంబ భీష్ముడిని సంహరించె శక్తికోసం తపస్సు చెస్తానని వెళ్లిపోతుంది. కొన్నాళ్ళకు విచిత్రవీర్యుడు కూడా మరనిస్తాడు . ఇప్పుడు భీష్ముడికి అతి పెద్దసమస్య వచ్చింది . సత్యవతి కొడుకులు ఇద్దరూ మరనించారు, అంబా, పరుసురాముడు, సత్యవతి అతన్ని ప్రలొభపెట్టారు . కానీ అవేవి అతన్ని మార్చలేక పోయాయి. ఆయన తన ప్రతిజ్ఞకు కట్టుబడి వుంటానని చెప్పాడు. కానీ అతను చేసిన ప్రతిజ్ఞ వృధాగా పొయింది.భీష్ముడు, తన తండ్రి కోరికముందు ఏదీ ఎక్కువకాదనుకున్నాడు ఇది అతని తల్లితండ్రి లమీద అతనికి వున్న గౌరవానికి నిదర్శనం

దాశరాజుకిచ్చిన మాటను నిలబెట్టుకోవడానికి తన గురువుతో యుద్ధం చెయ్యడానికీ కూడా అతను వెనుకాడాలేదు . యుద్ధం చేసేముందు ఏ గురువుతో యుద్ధం చెయబోతున్నాడో అతని కాళ్లకు నమస్కరించి యుద్ధం మొదలుపెట్టాడు . ఇది అతని గురువు మీద అతనికి వున్న మర్యాద తల్లితండ్రుల తర్వాత అంతటి స్థానం గురువుదే అని అతను తనచేతల ద్వారా చెప్పాడు

భీష్ముడి మరణం : భీష్ముడు కురుక్షేత్ర సంగ్రామంలో ఈ కురువృద్ధుడు చేసిన యుద్ధం పాండవుల సైన్యాన్ని సగానికి పైగా నాశనం చెశాడు . ఎంతోమంది అతిరథ మహారథులను ఒక్కరోజులో నేలకూల్చాడు .యుద్ధంచేసి చేసి , విసుగు చెంది స్వచ్ఛంద మరణాన్ని కోరుకొని, బాణాలతో నిర్మించిన మంచంపై కూలబడ్డాడు ఆ ఆఖరిక్షణంలో కూడా యుధిష్టరుడికి ఎన్నో ధర్మాలను బోధించాడు. అసలు ఈ భీష్ముడు ఎంతగొప్పవాడో దీనిని చూస్తే మనకు తెలుస్తుంది

## వేదవ్యాసుడు

S. అలేఖ్య I బియస్సీ BZC
ప్రభుత్వ డిగ్రీ కళాశాల గణపవరం ఏలూరు జిల్లా

వేదవ్యాసులు సతీదేవి పరాశరుల పుత్రుడు . వశిష్టుని ముని మనుమడు. ఇతనికి కృష్ణద్వైపాయనుడు బాదరాయణుడని కూడా పేర్లు.ద్వీపంలో నల్లని వర్ణంతో జన్మించాడు కావున కృష్ణ ద్వైపాయనుడని కూడా పిలువబడినాడు వేదవ్యాసుడు – జననం :మస్త్యగంధి దాశరాజుకుమార్తెగా పెరుగుతూ ఉంటుంది. ఆమెనే సత్యవతి అని కూడ అంటారు. ఆమె యుక్త వయస్సుకు వచ్చాక తన తండ్రికి సాయంగా తాను ఆ యమునా నది మీద పడవ నడుపుతూ ఉంటుంది. ఒక రోజు శక్తి మహర్షి కుమారుడైన పరాశర మహర్షి తీర్ధయాత్రల నిమిత్తమై యమునను దాటవలసి వస్తుంది. అప్పుడు అతనికి ఈ మస్త్యగంధి పడవ కనిపించగా దానిలోఎక్కుతాడు. పడవ నదిలో కొంత దూరం వెళ్ళాక పరాశర మహర్షి కి మస్త్యగంధి పై కామవాంఛ కలుగుతుంది. అది ఆమెతో ప్రస్తావించగా దానికి ఆమె ఇందరి మహానుభావుల మద్య ఇంత జ్ఞానులయిన మీరు ఇలా ఎలా ప్రవర్తించగలరు? అని అడుగుతుంది. దానికి సమాధానంగా పరాశర మహర్షి ఒక మాయా తిమిరాన్ని(దట్టమైనమంచు పొరను ) తాము ఉన్న పడవచుట్టూ సృష్టిస్తాడు.

పరాశర మహర్షితో సంగమిస్తే తన కన్యత్వం భంగం అవుతుంది, తిరిగి తన తండ్రివద్దకు ఎలా వెళ్ళాలి? అని అడిగింది. ఆమె తన శరీరం నుండి వస్తున్న ఈ మస్త్యగంధం తనకు నచ్చలేదు కనుక దానిని దూరం చేయమని కోరింది.దానికి పరాశర మహర్షి ఈ చేపల వాసన పోవటమే కాదు ఇక మీద ఆమె శరీరం నుండి గంధపు వాసన ఒక యోజనం దూరం వరకు వ్యాపిస్తుంది, దాని వల్లనే ఆమెను అందరూ'యోజన గంధి' అని పిలుస్తారు అని వరం ఇస్తాడు.

అప్పుడు వారి కలయిక లో సధ్యగర్భంలో అప్పటికి అప్పుడే వ్యాసుడు జన్మిస్తాడు. వ్యాసుడు సూర్య సమాన తేజస్సు కలిగి, సర్వ వేద జ్ఞాన ంతో పుడతాడు.అలా పుట్టిన వ్యాసుడు తన తల్లితో తానూ తపస్సుకు వెళ్తున్నానని, తన తల్లి ఎప్పుడు తనను పిలిస్తే అప్పుడు తాను తప్పక వస్తానని మాట ఇచ్చి తన తల్లి అనుమతితో తపస్సుకు వెళ్ళి పోతాడు.

తనతో సంగమించిన తరువాత కూడా ఆమె కన్యత్వం చెడదు అని చెప్పి ఏమైనా మరోవరం కోరుకో మని చెప్పాడు ప్రపంచములో ఇతనికి సమానమైన విద్వాంసుడు మనకు గోచరించాడు. అందుకే వ్యాసోచిష్టం జగత్ సర్వం అని లోకోక్తి. వ్యాసుడు వేద వాజ్మయంని లోతుగా అధ్యయనం చేసి పలువురికి ఉపయోగపడినట్లు క్రమబద్ధంలో సవరణలు విభజన ప్రసరింపచేసినాడు. అంటే వేదాలను వివరించినాడు కాబట్టి వేదవ్యాసుడు అని పేరు వచ్చింది. కాబట్టిఅందుకే ప్రతి హిందువు నిత్యం వీరికి జలాంజలి సమర్పించాలని వేదవ్యాసుడు తత్వజ్ఞానం విద్వాంసుల వద్ద మాత్రమే ఉండడం సముచితం కాదు అది సామాన్య జనుల వద్దకు వెళ్ళాలనే ఆలోచనలో కథల రూపంలో అష్టాదశ పురాణాలను రచించాడు.

ప్రజలకు ఉత్తమ మార్గదర్శనంలో ఉపకారము చేసినాడు వ్యాసుడు . వేదవ్యాసుడు వేదాలను నాలుగు భాగాలుగా విభజించి హైందవ సాంప్రదాయంలో కృష్ణద్వైపాయుడుగా పిలువబడే వాడు వ్యాసుడు .వేదాలను విభజించడం వల్ల వేద వ్యాసుడయ్యాడు. వేదాలతో పాటు మహాభారతం, మహాభాగవతంతో పాటు అష్టాదశపురాణాలు రచించాడు వ్యాసుడు. వ్యాసుడు జన్మించిన వెంటనే తల్లి అనుమతితో తపోవనానికి వెళతాడు. ఆ తరువాత సత్యవతీ శంతనుల వివాహం జరిగింది.

సత్యవతీ శంతనుల వివాహకాలంలో దాశరాజు విధించిన షరతుల కారణంగా భీష్ముడు ఆమరణాంతం బ్రహ్మచర్య వ్రతం అవలంబిస్తానని భీషణ ప్రతిజ్ఞ చేశాడు.

శంతనుని మరణం తరువాత వారి కుమారులైన చిత్రాంగదుడు బలగర్వంతో గంధర్వుని చేతిలో మరణం చెందాడు. విచిత్రవీరుడు సుఖలాలసతో అకాలమరణం చెందాడు. భరతవంశం వారసులను కోల్పోయిన తరుణంలో సత్యవతి భరతవంశ పునరుద్ధరణ కోసం తన పుత్రుడైన వ్యాసుని మనన మంత్రం చేత తన వద్దకు రప్పించింది. భరతవంశాన్ని నిలపమని వ్యాసునికి ఆదేశించింది. తల్లి ఆదేశాన్ననుసరించి వ్యాసుడు అంబికకు దృతరాష్టుని, అంబాలికకు పాండురాజుని, దాసికి విదురుని ప్రసాదించి తిరిగి తపోవనానికి వెళతాడు.

ఆ తరువాత వ్యాసుడు గాంధారి గర్భస్రావం సమయంలో ప్రవేశించి గాంధారి మృత పిండం నూట ఒక్క నేతికుండలలో పెట్టి వాటిని పరిరక్షించే విధానాన్ని చెప్పి తిరిగి తనదారిన తాను వెళతాడు.దుర్యోధనుడు భీమునిపై మూడుమార్లు హత్యాప్రయత్నం జరిపిన పిమ్మట తన తల్లికి కురువంశంలో రానున్న పెను దుష్పరిణామాలు సూచించి వాటిని ఆమె తట్టుకోవడం కష్టమని తపోవనానికి వెళ్ళి ప్రశాంత జీవితం గడపమని సూచించి తిరిగి తనదారిన తాను వెళతాడు. తరువాత లక్క ఇంటి దహనం తరువాత హిడింబాసురుని మరనానంతరం హిడింబి భవిష్య సూచనపై శాలిహోత్రుడు నివసించిన ఆశ్రమప్రాంతంలో పాడవులు నివసించే సమయంలో వ్యాసుడు పాండవుల చెంతకు వచ్చి వారికి ఊరట కలిగించాడు. ఆ ఆశ్రమ మహత్యం చెప్పి అక్కడ సరస్సులో జలము త్రాగిన వారికి ఆకలి దప్పులు ఉండవని, అక్కడి వృక్షముకింద నివసించే వారికి శైత్య, వాత, వర్ష, ఆతప భయములుండవని సలహా అందించాడు. భీముని వివాహమాడ కోరిన హిడింబను కోడలిగా చేసుకోవడానికి సంశయిస్తున్న కుంతీదేవికి హిడింబ పతివ్రత అని ఆమెను కోడలిగా చేసుకోవడం శుభప్రధమని ఆమె సంతానం ద్వారా పాండవులకు సూచించి తనదారిని తాను వెళతాడు.

ఆ తరువాతి కాలంలో ద్రౌపది స్వయంవరానికి ముందుగా పాందవులకు దర్శనమిచ్చి వారికి ద్రౌపది పూర్వజన్మ వృత్తాంతం వివరించి స్వయంవరానికి వెళ్ళమని వారికి శుభంకలుగుతందని చెప్పి ద్రౌపది వివాహం తీరు ముందుగానే సూచించి అంతర్ధాన మయ్యాడు. వ్యాసుడికి నలుగురు శిష్యులు ఉన్నరు. పైల,జైమిని,వైశంపాయనమరియు సుమంతుడు. ప్రతి ఒక్కరికి నాలుగు వేదాలలో ఒకదానిని వ్యాప్తి చేసే బాధ్యత ఇవ్వబడింది.ఋగ్వేదానికిపైల , సామవేదానికి జైమిని ,వైశంపాయనుడికి యజుర్వేదాన్ని మరియు అథర్వవేదానికి సుమంతుడు బాధ్యతలు నిర్వహించారు .అందుకే ప్రతి హిందువునిత్యంవీరికి జలంజలిసమర్పించాలి.

వేదవ్యాసుడు తత్వజ్ఞానంవిద్వాంసులవద్ద మాత్ర ఉండడం సముచితం కాదు .వీటిలోని భాగవతం పురాణం చిత్త శాంతి కలిగిస్తుంది.పంచమ వేదంవంటి మహాభారత గ్రంధానీ రచించి ఒక ఇతిహాస కరకుడుగా చారిత్ర కుడిగా ఆధ్యాత్మిక వేత్త గా ఆర్థికవేత్తగా రాజనీతి వేత్తగా లోక ప్రసిద్ధి వేదవ్యాసుడు పరిపూర్ణ తత్వ జ్ఞానం తో బ్రహ్మసూత్రములు రచించాడు.నాలుగు అధ్యాయాలు పదహారు పాదాలు 550 సూత్రాలు వాటిలో విశ్వంలోని ఏ ఒక్క తాత్విక విచారణను విడిచిపెట్టకుండా ఆత్మ అనాత్మ ల విషయంలో సహ సరళ సుందర శైలిలో చర్చించి తత్వోపదేశం చేశాడు

వ్యాసుడు అనేది ఒక పేరు కాదు అది ఒక వ్యవస్థ అది ఒక్క పీఠము ద్వాపరయుగము నందు విద్య ధర్మం. ద్వాపరమున స్వయం ప్రభువు ద్వితీయ ద్వాపరమున ప్రజాపతి వారసులైన పక్షం బృహస్పతి వరుణుడు మొదలగు వారు ఆస్థానములో అలంకరించి వేద ధర్మాలను నిర్వహించినారు. వేదాలను నాలుగు భాగాలుగా విభజించి హైందవ సంప్రదాయంలో కృష్ణద్వైపాయనుడు గా పిలవబడిన వాడు వ్యాసుడు అలా వేదాలను విభజించడం వల్ల వేద వ్యాసుడు వేదాలతో పాటు మహాభారతం మహాభాగవత తో పాటు అష్టాదశపురాణాలు రచించాడు.

వ్యాసుడు సప్తచిరంజీవులలో ఒకరు . మహాభారతాన్ని రచించిన వ్యాసుడు భారత కథలో ఒక భాగమై నాడు అయినప్పటికీ వ్యాసుడు కర్తవ్య నిర్వహణ మాత్రమే చేస్తూ మిగిలిన వారికి కర్తవ్యబోధ చేస్తూ తిరిగి తనదారిన తాను వెళ్లిపోయాడు. వ్యాసుడు చేసిన పని సరైనదే అనే సామాజిక దృఢ నిశ్చయానికి కలిగించాడు వేదవ్యాసుడు మెరు నగరము పై

శివుని గురించి తపస్సు చేసి రాగ అతీతుడైనపుత్రుణ్ణి పొందాడు.రేగుచెట్ల వనంలో జన్మించాడు కాబట్టి బాదరాయణుడు అయ్యాడనేది ఓ కథనం. ఈయనే బ్రహ్మ సూత్రాలు రాసి వేద వేదాంత విశేషాలను అందులో నిక్షిప్తం చేశాడు. బ్రహ్మ సూత్రాలు, భగవద్గీత, ఉపనిషత్తులను ప్రస్తాన త్రయం అంటారు .ఈ మూడింటికీ కర్త వ్యాసుడే. పతంజలి యోగ శాస్త్రానికి ఆధారం వ్యాసమహర్షి చెప్పిన సూత్రాలే. అంతటి విశిష్ట వ్యక్తి భగవాన్ వేద వ్యాస మహర్షి .ఆయన పెట్టిన అక్షరభిక్ష అన్నపూర్ణగా ఇప్పటికి వెలిగిపోతుంది.

## సత్యవతి

ఆర్.ఎన్.వి. సాయి సుమతి I బియస్సీ BZC
ప్రభుత్వ డిగ్రీ కళాశాల గణపవరం ఏలూరు జిల్లా

సత్యవతి మహాభారతంలో "శంతనుడి" భార్య.కౌరవ పాండవులకు మహా పితామహురాలు .కౌరవ వంశమాత.ఒకప్పుడు ఒక సామాన్యపల్లె పడతి.దాసరాజు అనే పల్లెపెద్దకు కుమార్తె.ఆమె ఒ ంటినుంచి చేపలవాసన వచ్చేది.ఆకారణంచేత ఆమెకు మత్స్యగంధనే పేరుండేది

వృత్తాంతం: దాసరాజునకుపెంపుడు కూతురు . వ్యాసుని తల్లి . శంతను ని భార్య.శంతనునని వలన ఆమె కనినకొడుకులు "చిత్రాంగదుడు విచిత్రవీర్యుడు". ఈమె ఉపరిచర వసువువీర్యమునశాపము చే యమునా నది యందు ఉన్న అద్రిక అను అప్సరసకుజన్మించెను. మరియు ఈమెకు యోజన గ్రంధి , మత్స్యగంధి అని నామములు ఉన్నాయి. ఈమె కన్యత్వం మున పరాశర మహర్షి వలన సద్యోగర్భం ధరించి కృష్ణద్వైపాయనుడు(వ్యాసుడు ) కనెను.

వ్యాసుడు జననం: ఒకనాడు సత్యవతి పడవ నడుపుతుండగా పరాశురుడు అనే జ్యోతిష్య శాస్త్ర ప్రవీణుడు అయిన మహాముని ఆమెను కామించాడు.తపస్సులకు తగదని ఆమె అభ్యంతరం పెట్టినఅతను నిగ్రహించుకోలేక పోయాడు. ఆమె శరీరం అంతా అతిలోక పరిమళ భరితమైన ,ఆమె కన్యాత్వం చెడకుండా వరమిచ్చాడు. అలా వారి సంగమం కారణంగా యమునా నదిలో ఒక ద్వీపంలో ఆమె సద్యోగర్భం నా జన్మించిన కొడుకే వ్యాసుడు . ఆ పిల్లవాడు పుట్టగానే 12 ఏళ్ల ప్రాయునిగా ఎదిగి ,తల్లికి ప్రణామం చేసి స్మరించి నప్పుడు దర్శనం చేసుకుంటానని మాట ఇచ్చి వెళ్ళిపోతాడు .ఆమె ఎక్కడికి వెళ్ళింది ఏమైంది ఎవరు అడగలేదు ఆమె శరీరం సుగంధలువిరజిమ్ముతున్నందుకు ఆమె "యోజన గ్రంధి" అయింది.

శంతనితో వివాహం: దేవవ్రతుడు(భీష్ముడు,గంగేయుడు) అనే కుమారునిహస్తినాపురం రాజైన శంతనుడికి అప్పగించి గంగ అతనిని విడిచిపోయింది .తర్వాత యమునా తీరంలో వేటకు వెళ్లిన శంతనుడు సత్యవతిని చూసి మోహించాడు. తనకిచ్చి పెళ్లి చేయమని ఆమె తండ్రి దాసరాజు నుకోరాడు. అయితే తన కుమార్తె సంతతికే రాజ్యం కట్టబెట్టేట ట్లు అయితేనే రాజుకు తన కుమార్తెను ఇస్తానని చెప్పాడు. తండ్రి ద్వారా ఈ సంగతి తెలుసుకున్న భీష్ముడు దాశరాజు వద్దకు వెళ్ళి ,తాను ఆజన్మాంతం బ్రహ్మచారిగా ఉంటానని తాను గానీ ,తన సంతానం గాని రాజ్యం కోసం సత్యవతి సంతానంతో పోటీపడే సమస్య రాదని భీషణంగా ప్రతిజ్ఞ చేశాడు.

సత్యవతిని తనకు మాతృదేవత గా అనుగ్రహించమని అర్ధించాడు. ఆమెను సగౌరవంగా తీసుకుని వెళ్లి తండ్రి తో వివాహం జరిపాడు.సత్యవతి శంతనులకు చిత్రాంగదుడు, విచిత్ర వీర్యుడు అనే బిడ్డలు కలిగారు.శంతనుని మరణాంతరం చిత్రాంగదుడు రాజయ్యాడు. కానీ ఒక యుద్ధంలో మరణించాడు. తరువాత భీష్ముడు విచిత్రవీర్యుని రాజును చేసాడు.అతనికి కాశీరాజు అయినా వారి కుమార్తెలు అంబిక,అంబాలికలను ఇచ్చి పెండ్లి చేశాడు.

దేవరన్యాయం: ఇక వంశ పరిరక్షణకు వేరే మార్గం లేదని భీష్ముని పట్టాభిషేకం చేసుకోమని కోరింది. కానీ భీష్ముడు ప్రతిజ్ఞ భంగనికినిరాకరించాడు. దేవర న్యాయం ప్రకారం పెద్దల అనుమతితో ఉత్తములైన బ్రాహ్మణులతో కోడళ్ళ కు ఆధారం జరిపి వంశాన్ని కాపాడుకోవచ్చని సూచించాడు . అప్పుడు సత్యవతి తన వివాహ పూర్వ వృత్తాంతం భీష్మునితో చెప్పింది. తనకే సద్యోగర్భం లో జన్మించినవ్యాసుడి తో కోడళ్లకు ఆధారం జరిపించవచ్చు నా అని అడిగింది .వ్యాసుని పేరు వినగానే భీష్ముడు

ఆమెకు ప్రణామంచేశాడు. తనను కన్నతల్లి అయినా గంగ వలనే ఆమె కూడా పరమపవిత్రమూర్తి అన్నాడు .ఆమె కారణంగా తమ వంశం పావనమైందని అన్నాడు.అనంతరం సత్యవతి వ్యాసున్ని స్మరించి తమ అవసరం తెలియజెప్పింది

## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల పాఠ్యపుస్తకాలలో బాలసాహిత్యం – ప్రాధాన్యం

డాక్టర్ సుంకర గోపాలయ్య
తెలుగు సహాయాచార్యులు
తాడేపల్లిగూడెం 9492638547

"పాపం, పుణ్యం, ప్రపంచమార్గం
కష్టం, సౌఖ్యం, శ్లేషార్థాలూ
ఏమీఎరుగనిపూవుల్లారా
అయిదారేడులపాపల్లారా" (శైశవగీతి, మహాప్రస్థానం)

పిల్లలు, దేవుడు చల్లనివారని ఓ సినీకవి అన్నాడు . దేవుడు సంగతి నాకు తెలియదు . పిల్లలు చల్లనివారు . సమస్త ప్రకృతి తమకోసం అనుకుంటారు . కంటికి కనిపించినవి, చెవులకి వినిపించినవి వాళ్ళు స్వచ్ఛమైన హృదయాలతో ఆస్వాదిస్తారు . వానకురవడం, మెరుపుమెరవడం, పక్షికూతలు, చుట్టూఉండే జంతువులు ... వీచేగాలి, పూచేపువ్వులు, దోబూచులాడే చంద్రుడు, ఉదయ సంధ్యా కాలాల సూర్యుడు ... అలా చూస్తూ ఉండే ఆకాశం ...మెరుస్తున్న నక్షత్రాలు...అన్నీవాళ్ళకి కొత్తగా అనిపిస్తాయి. ఉరకలేపిస్తాయి. ఆలోచింపజేస్తాయి. ఆ వయస్సు వారికి స్వర్గం . అప్పుడు మనం వారి ఆలోచనలను పట్టుకోవాలి. సరియైనదిశలో పెట్టుకోవాలి. అడిగే ప్రశ్నలకు ఆబగా సమాధానం ఇవ్వాలి . ఆసమాధానం ఊకొట్టించేకథ కావొచ్చు.జోకొట్టేపాట కావొచ్చు.చిందులేసేగేయం కావొచ్చు.మెదడుకు మేత పెట్టే పొడుపుకథ, నీతిని తెలిపే పద్యం కావొచ్చు.

ఈ నేల మనకు అద్భుతమైన జానపద నేపథ్యం ఇచ్చింది . అది చిలక పాట కావొచ్చు . చీమకథ కావొచ్చు. పిల్లలకి చెప్పాలేగానీ వాడి ఊహలు ఏడేడు సముద్రాలు దాటుతాయి . పేదరాశిపెద్దమ్మ కథలు , కాశీమజిలీ కథలు , పంచతంత్రం, నీతిచంద్రిక...ఇలా చాలా ఉన్నాయి . బాల్యంలో ఇలాంటివి తెలుసుకుంటే ... భాష నిర్మితం అవుతుంది . కొత్తభావాలు పుడతాయి. విత్తనంబలంగా ఉంటేనేకదా పంట పండుతుంది మొలక మహావృక్షం అవుతుంది.

బాల్యంలో బాలబాలికలకు శ్రద్ధగా వినడానికి, వారి భావాలను స్వచ్ఛంగా వెల్లడిరచేందుకు లేదా నాలుగు అక్షరాలు వచ్చాక ఉత్సాహంగా చదువులో మునిగి ఆస్వాదించడానికి ఉపయోగపడే సాహిత్యం బాలసాహిత్యం. 'బాలసాహిత్యం' అనే సారవంతపు సహజఎరువు 'బాల్యం' అనేమొక్కకు అందినప్పుడు' ఉన్నత మానవుడు' అనే నీడనిచ్చేచెట్టు ... మానవత్వపు ఫలాలుఇచ్చే ఉద్యానవనం అవుతుంది.

ఈవ్యాసంలోఆంధ్రప్రదేశ్రాష్ట్రప్రభుత్వంరూపొందించినప్రాథమికస్థాయితరగతుల(1 నుండి5) వరకుఉన్నతెలుగుపాఠ్యపుస్తకాలలో'బాలసాహిత్యం'ఎలాఉంది? ఏమున్నాయి? అనేఅంశాలనుపరిశీలిద్దాం. గేయం, కథ, కథనం, గేయకథ, పద్యకథ, అభినయగేయాలు, బాలగేయాలు, పొడుపుకథలు, ఏకపాత్రాభినయాలు, హాస్యకథలు, జానపదకథలు, జానపదగేయాలు..ఇలాదాదాపుఅన్నిప్రక్రియలనుపాఠ్యాంశాలలోభాగంచేశారు. అంతర్లీనంగావీటిల్లోఈక్రిందిఅంశాలుఉన్నాయి

1. నైతికవిలువలు
2. దేశభక్తి
3. మహానీయులచరిత్ర
4. మానవీయవిలువలు
5. పిల్లలస్వభావం
6. సంస్కృతి, సంప్రదాయాలు
7. సమయస్ఫూర్తి
8. హాస్యం
9. సామాజికాంశాలు
10. సృజనాత్మకత

పైఅంశాలువారిహృదయాల్లోచేరితే... వారివికాసానికిరాచబాటవేసినట్టే. పూలబాటతోస్వాగతంపలికినట్టే. ఆంధ్రప్రదేశ్ప్రభుత్వంప్రాథమికస్థాయితరగతులకుఇచ్చినతెలుగుపాఠ్యపుస్తకాలలోగతంకంటేఎక్కువగాబాలసాహిత్యానికి ప్రాధాన్యంఇచ్చారు. అనేకప్రక్రియలను, రచయితలనుపరిచయంచేశారు. ఆపుస్తకాలకు'తెలుగుతోట'అనేపేరుపెట్టారు 1వతరగతిగేయంచూడండి–

చిన్నపడవపెద్దపడవ కాగితంతోచేసినట్టి
చిత్రమైనకత్తిపడవ ఆగిపోనిఈపడవ
నీటిమీదనడిచేటి వానకురిసినంతనే
నీట్లైననాపడవ వదలాలినాపడవ

– దొప్పలపూడిరాధాకృష్ణమూర్తి

చాలా చిన్న పదాలతో పిల్లలని హత్తుకునే విధంగా రాయడం తేలిక కాదు . కురుస్తున్న వానలో తడవాలని పిల్లలకు ఉంటుంది. పారేనీటిలో పడవలు వదలాలని ఉంటుంది. ఆ లోపల పుట్టే ఇలాంటి చిన్న కోరికలు తీర్చుకుంటే వాళ్ళు సంతృప్తి చెందుతారు. అన్నమయ్య రాసిన చందమామ రావే , వేటూరి వారి మేలుకొలుపులు , దేవులపల్లి గేయం అమ్మఒడి , చింతాదీక్షితులు గారి తారంగం, వెలగా వెంకటప్పయ్యగారి బావా బావా పన్నీరు, జై సీతారం, ఇల్లు` ఈగ, దిగంబరకవి కమ్మిశెట్టివేంకటేశ్వరరావు (మహాస్వప్న) గారి శుభదాయిని, కస్తూరి నరసింహమూర్తి ఎలుకమ్మ, సమతారావు గారి ఉడత ఉడత హూచ్, బి.వి. నరసింహంగారి తాయిలం , మొదలయిన అద్భుతమైన బాల గేయాలను 1 వ తరగతి చిన్నారులకు అందించారు. ఆబుల్లి పెదవులు పాడుతూ , లేలేత చేతులు తిప్పుతూ , పాదాలు ఆడిస్తూ ఆ గేయాలు పాడుతూ ఉంటే చెవులు శ్రద్ధగా వింటాయి. హృదయాలు పుష్పిస్తాయి. ఆ గేయాల ద్వారా వారి మెదడు వికసిస్తుంది . 'ఏదోచదివేస్తున్నాం' అనే భావన రాకుండానే చాలా నేర్చుకుంటారు.

2 వ తరగతి పాఠ్యపుస్తకంలోని ఈగేయం చూడండి

ఊరికెళ్తానమ్మఊరికెళ్తాను మామయ్యచెబుతాడుమామంచికథలు
అమ్మమ్మగారీఊరికెళ్తాను అత్తమ్మఆటాడబొమ్మలిస్తుంది
ఊరికెళ్తానమ్మఊరికెళ్తాను అందుకేఇష్టమ్ముఅమ్మమ్మఊరు
కొత్తకారెక్కికొత్తూరువెళ్తాను ఊరికెళ్తానమ్మఊరికెళ్తాను
అమ్మమ్మపెడుతుందితీపిఅప్పాలు
తాతయ్యకుట్టించుకొత్తలంగాలు అలపర్తివెంకటసుబ్బారావు

ఈగేయంద్వారా'అమ్మ'వైపుబంధువులు, వారితోఉండేఅనుబంధాలు– వాటిఆవిష్కరణచక్కగాతెలుస్తుంది. ఇంకోటిమ, యఒత్తులుసులభంగాపరిచయంఅవుతున్నాయి.

2వతరగతిపాఠ్యపుస్తకంలోగురజాడరాసిన'చిలకల్లారాచిలకల్లారా'గేయంఅద్భుతంగాఉంది

పూచినపూలు – న్యాయపతిరాఘవరావు
పరుగుపందెం – జైసీతారాం
వాన – పాయలసత్యనారాయణ
అద్దాలబస్సు – బాలాంత్రపురజనీకాంతరావు
కొయ్యగుర్రం – బాలాంత్రపురజనీకాంతరావు
పాపనవ్వు – వేటూరిప్రభాకరశాస్త్రి మొదలైనవారిగేయాలు పాఠ్య ప్రణాళికలో పెట్టారు

అమ్మభాషనిఆడుతూ,పాడుతూనేర్చుకునేందుకుబాలాగేయాలుఎంతగానోదోహదంచేస్తాయిపిల్లలచేతమాట్లాడిరచ డంద్వారా,పాటలుపాడిరచడంద్వారావారుత్వరగానేర్చుకునేఅవకాశంఉంటుంది3వతరగతిపాఠ్యపుస్తకంలోదాదాపుఅన్ని ప్రక్రియలలోనిబాలసాహిత్యాన్నిపరిచయంచేశారు.నాబాల్యంలోఇలాంటిపుస్తకాలుచదవలేకపోయినందుకుచాలాబాధకలు గుతోంది.పాలగుమ్మివిశ్వనాథంగారి'పంటచేలు'అనేగేయంచూడండి-

పంటచేలగట్లమీదనడవాలి
ఊహలేమొరెక్కలొచ్చిఎగరాలి
మాఊరుఒక్కసారిపోయిరావాలి
జ్ఞాపకాలబరువుతోతిరిగిరావాలి ॥పంటచేల॥
ఒయ్యారినడకలతోఆఏరు
ఆఏరుదాటితేమాఊరు
ఊరిమధ్యలోకోవెలా, కోనేరు
ఒక్కసారిచూస్తిరా, తిరిగిపోలేరు....

ఇలాసాగుతుందిపాట.చిన్నతనంలో ఇలాంటి పాటలు వినడంద్వారా, వారు చూసిన దృశ్యాలను పిల్లలు వర్ణించడం మొదలు పెడతారు. 'సృజనాత్మకత'కు బీజం పడుతుంది. అమ్మ, నాన్న, కుటుంబం, ఊరు, ఏరు, చెరువు, నది...ఇలాచూసినప్రతిఅంశాన్నిబాలబాలికలుఏదోఒకరూపంలోచెప్పేప్రయత్నంమొదలుపెడతారు మనసాహిత్యానికివారసత్వందొరుకుతుంది. కొనసాగింపుఉంటుంది.

కస్తూరినరసింహమూర్తిగారిపాటచూడండి

"అందాలతోటలోబాలఏమంది
ఆడగాపాడగాతోడురమ్మంది
గున్నామామిడిపైనికోయిలేమంది
'కూ'అంటే'కూ'అన్నకొంటెఎవరంది!"

ఇలాసాగుతుంది. ఈపాటనుచాలాపొడిగించవచ్చు. పిల్లలుఆపనినిసులభంగాచేస్తారు.

| | |
|---|---|
| తెలుగుతల్లి | – శ్రీశ్రీ |
| తల్లీభారతివందనం | – దేవులపల్లి |
| బంగారుపాపాయి | – మంచాళజగన్నాథరావు |
| అందమైనచందమామ | – నండూరిరామమోహనరావు |
| తెలుగుతోట | – కందుకూరిరామభద్రరావు |
| అందమైనపాట | – జి.వి. సుబ్రహ్మణ్యం |
| మావూరిఏరు | – మధురాంతకంరాజారాం |

మొదలైనగేయాలు,చక్కనిచిత్రాలతోఅలరించేవిధంగాఉన్నాయి.అలాగేఈసపుకథలు, పరమానందయ్యశిష్యులకథలు, లియోటాల్‌స్టాయ్‌కథ, ఆలూరిబైరాగిరాసిన'మంచిబాలుడు'అనేగేయకథ చింతాదీక్షితులపొడుపుకథలుకూడాఉన్నాయి.

| | |
|---|---|
| సత్యమహిమ(గేయకథ) | – అవధానిరమేష్ |
| పడవనడపవోయ్ | – వింజమూరిశివరామారావు |
| కంటినఖిలాండ | – అన్నమయ్య |

లాంటివారి పాటల్ని పరిచయం చేశారు . దేశభక్తి గేయాలను పాఠ్యాంశాలుగా పెట్టారు . తెలుగుసాహిత్యం ఆసాంతం చదివితే తప్ప , తెలియని రచయితలు , 4వతరగతి స్థాయిలోనే చదివే అవకాశం ఉంది . పద్యాలు కూడా బాలసాహిత్యంలో భాగం.1 వతరగతినుండి 5వతరగతి వరకు వివిధ శతకాలనుండి 50 పద్యాల వరకు చేర్చారు.

ఈ పాఠ్యపుస్తకాలలోని 'బాలసాహిత్యం' పిల్లలకుని జాయితీగా అందించగలిగితే ... ఇప్పుడు ప్రాథమిక పాఠశాల పిల్లలు 'సాహిత్యాన్ని' నెత్తిన పెట్టుకుంటారనడంలో అతిశయోక్తి లేదు

5 వ తరగతి పాఠ్యపుస్తకంలో కూడా దాదాపు అన్ని ప్రక్రియలలోని బాలసాహిత్యాన్ని పాఠ్య ప్రణాళికలో చేర్చారు. 'జాన్‌కోవ్' అనే ప్రసిద్ధ దక్షిణాఫ్రికా రచయిత ,అనువాద కథను చేర్చడం హర్షణీయం .విద్వాన్ విశ్వం'పెన్నేటిపాట',బోయభీమన్న'జయ ఈ జయ అంబేద్కర' లాంటి రచనల్ని అందించారు . 'తెలుగుతోట`4' లో కూడా అన్ని ప్రక్రియలకు సంబంధించిన బాలసాహిత్యాన్ని పొందుపరిచారు

'తెలివైనదుప్పి' అనే ఒక జాతక కథను అందించారు. ఆశ ప్రమాదంలోకి నెడుతుంది, చాలా ఎరుకతో ఉండాలని ఆ కథ తెలుపుతుంది . సొదుంరామ్మోహన్ గారి 'విందుకథ' తమాషాగా ఉంటుంది . బలవంతుడిని ఎలా ఎదుర్కోవాలో చూపే'కందిరీగకిటుకు'అనే రావూరి భరద్వాజ కథ ద్వారా తెలిపారు .పిల్లలస్వభావం గురించి చక్కగా తెలియజేసిన కథ' పరివర్తన' .ఈకథ రాసినవారు వేంకటపార్వతీశ కవులు . మర్యాదరామన్నకథ, నీతిచంద్రికకథ, పురాణకథ, నసిరుద్దీన్‌కథ, పంచతంత్రకథ.. ఇలా మంచివిందులాంటి రచనలను కూర్చి ,పిల్లల మనోభావాలకు భీమునిభాగం గౌరవించడం సంతోషకరమైన విషయంగా చెప్పాలి . కథలు ఆలోచనలు కలిగిస్తాయి . ఊహలను రెట్టింపు చేస్తాయి . సాహిత్యంపట్లఆసక్తినికలిగిస్తాయి.

ఇంకాఇందులో

| | |
|---|---|
| వెయ్యేళ్ళకవినోయ్ | – అడవిబాపిరాజు |
| ఏరువాకపాట | – బిరుదురాజురామరాజు |
| వీరగంధం | – త్రిపురనేనిరామస్వామి |

బాల సాహిత్యం ప్రధానంగా పిల్లల్ని ఆనందింపజేస్తూ అభ్యసనం వైపు తీసుకుపోతుంది . మన భాషపట్ల గొప్ప గౌరవాన్ని కలిగిస్తుంది. భాషా సామర్ధ్యాలను పెంచుతుంది. పిల్లలు భావ వ్యక్తీకరణ స్వేచ్ఛగా చేస్తారు . పిల్లల అర్థవంతమైన అభ్యసనానికి, ఆనందకరమైన జీవనానికి బాలసాహిత్యం ఇతోధికంగా సాయంచేస్తుంది . గేయాలను పాడిగించడం,చిత్రాలను చూసి కథలను ఊహించడం , తరువాత ఏమి జరిగిందో ఆలోచించడం మొదలైన కృత్యాల ద్వారా వారిలో 'సృజనాత్మకత' పెరుగుతుంది . క్రమశిక్షణ, నీతివంతమైన జీవనానికి ఇందులోని కథలు తీసుకెళ్తాయి . ఈబాల సాహిత్యాన్ని ఉపాధ్యాయులు,పిల్లలహృదయాల్లోకి చేర్చగలిగితే వీటికి సార్ధకత చేకూరుతుంది

## నేనూ... నా కథ...

సౌజన్య II B.Com
ప్రభుత్వ డిగ్రీ కళాశాల గణపవరం ఏలూరు జిల్లా.

హాయ్!

నా పేరు సౌజన్య. మా ఊరు ఛానుమిల్లి. నేను గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ లో సెకండ్ ఇయర్ చదువుతున్నాను. బీకాం ఒకేషనల్ గ్రూప్ స్టూడెంట్ని.నా ఫ్యామిలీలో ఫోర్ మెంబర్స్ ఉంటాము. మా డాడీ అమ్మ అక్క నేను. మా డాడీ వ్యవసాయం చేస్తారు. వ్యవసాయంతోపాటు బిజినెస్ కూడా చేస్తారు. నాకు ఒక అక్క ఉంది. తను చాలా బ్రిలియంట్. చాలా బాగా చదువుతుంది. నేను కూడా డిగ్రీ అయ్యాక చేద్దాం అని అనుకుంటున్నాను. నేను అసలు ఇలా నా లైఫ్ గురించి అనుకోలేదు. కాకపోతే మా తెలుగు సార్ ఖచ్చితంగా రాయాల్సిందేనని పట్టు పట్టడం వల్ల రాయవలసి వస్తుంది.

నేను డైలీ మార్నింగ్ 6:30 కి లేస్తాను. తర్వాత కొంచెం సేపు ఫోన్ చూస్తాను. తర్వాత వెళ్లి కాలేజీకి వెళ్లడానికి రెడీ అవుతాను. నాకు సాంగ్స్ వినడం అంటే చాలా ఇష్టం. ఖాళీగా ఉన్నప్పుడు ఎక్కువ సాంగ్స్ వింటూ ఉంటాను. రెడీ అయ్యాక టిఫిన్ చేసి కాలేజీ కి స్టార్ట్ అవుతాను. కాలేజీకి వచ్చాక అన్ని లైన్లో జరుగుతాయి. మధ్యలో ఖాళీ దొరికినప్పుడు ఫ్రెండ్స్తో సరదాగా టైం పాస్ చేస్తాను. నా ఫ్రెండ్స్ చాలా మంచి వాళ్ళని అసలు అనుకోకండి. వాళ్ళు పైకి కనబడే అంత మంచి వారు కాదు. అసలు సైలెంట్ కాదు వాళ్ళు. చాలా సైలెంట్ అని నేను సైలెంట్ అని అనుకుంటున్నారేమో. నేను సైలెంట్ కాదు.

నేను చాలా సైలెంట్.కాకపోతే నేను బయటికి చాలా సైలెంట్గా కనపడతానని నా ఫీలింగ్. కాకపోతే ఏ మాటకి ఆ మాటే చెప్పుకోవాలి. నా ఫ్రెండ్స్ మంచివాళ్లే కాకపోతే అప్పుడప్పుడూ కొంచెం పిచ్చి గా బిహేవ్ చేస్తారు నాకు ఒక గ్యాంగ్ ఉంది నా ఫ్రెండ్స్ గ్యాంగ్ లో ఉండే వాళ్ళందరూ ఒక టైప్ లో ఉంటారు నా లైఫ్ లో నా ఫ్యామిలీ తరువాత నా ఫ్రెండ్స్ ఒక బెస్ట్ ఫ్రెండ్ షిప్ కి నేను చాలా వాళ్ళు ఇస్తాను ఫ్రెండ్స్ కోసం ఏద్దైనా చేస్తా ఎందుకంటే మనకి ఫ్యామిలీ కావాలి దేవుడు ముందే డిసైడ్ చేస్తాడు ఫ్రెండ్స్ ని కానీ మనమే డిసైడచేసుకుంటాము. సరే మరి ఇప్పటి వరకు నా ఫ్రెండ్స్ గురించి చెప్పా కదా ఇప్పుడు నా గురించి చేద్దాం అనుకుంటున్నావ్ నేను ఫస్ట్ క్లాస్ నుంచి టెన్త్ క్లాస్ వరకు గవర్నమెంట్ స్కూల్ లో చదువుతున్నాను మా ఊరి లోనే ఉంది ఆ స్కూల్ స్కూల్ లైఫ్ లో నాకు చాలా మర్చిపోలేని మెమోరీస్ ఉన్నాయి స్కూల్లో ఉన్నప్పుడు కాలేజీ లైఫ్ కి ఎప్పుడు వెళ్తారు అనిపించేది కానీ నిజం చెప్పాలంటే మన లైఫ్ లో స్కూల్ డేస్ బెస్ట్ డేస్.

స్కూల్ లైఫ్ లో మనం చాలా నేర్చుకుంటాం ఎన్నో మెమరీస్ని దాచుకుంటాను. స్కూల్లో ఉన్నప్పుడు జరిగిన గొడవలు తలుచుకుంటే ఇప్పుడు చాలా కామెడీగా అనిపిస్తాయి కానీ నా లైఫ్ లో అయితే స్కూల్ లైఫ్ ఇచ్చింది. నిజం చెప్పాలంటే నేను స్కూల్లో ఉన్నప్పుడు  మా టీచర్స్ తో కూడా గొడవ గొడవ పడేదాన్ని. ఎంత గొడవ పడిన మా టీచర్స్ నన్ను ఏమీ అనేవారు కాదు. ఎందుకంటే బాగా చదివేదాన్ని ఫస్ట్ నుంచి టెన్త్ క్లాస్ వరకు. ఫస్ట్ టైం సెకండ్ పైన వచ్చే దాన్ని.

టెన్త్ లో అయితే స్కూల్ ఫస్ట్ వచ్చా. నా గురించి గొప్పలు చెబుతున్న అని అనుకోకు. నేను చెప్పింది నిజమే. నేను ఏదైనా సరే ఉన్నది ఉన్నట్లుగా మాట్లాడేస్తా. ఏదైనా సరే ముక్కుసూటిగా మాట్లాడతాను. నా తప్పు లేకుండా నన్ను ఎవరైనా ఏమైనా అంటే అస్సలు ఊరుకునేది కాదు. ఇప్పటికీ అలాగే ఉన్న. అందరూ అంటారు నాకు చాలా కోపం ఎక్కువ అని. అది నిజమే.    నా తప్పు లేకుండా ఏమైనా అంటే అసలు మాట పడను. చాలామంది అంటారు ఇంట్లో చిన్న వాళ్లకు కోపం ఎక్కువ అని. అదే నా విషయంలో కరెక్ట్ అయింది. ఉన్నది ఉన్నట్లుగా మాట్లాడడం వల్ల కొంతమందికి నేను నచ్చలేదు.అయినా సరే నేను ఏమీ ఫీల్ అయ్యేదాన్నికాదు. దేవుడు అందరికీ నచ్చడు. ఇంక మనం        , మన బిహేవియర్ నచ్చాలనే రూలేమీ లేదుగా అని అనుకుంటా.చాలా మంది అనుకుంటారు నాకు చాలా యాటిట్యూడ్ ఎక్కువ అని. కానీ నేను అనుకుంటా నాకు ఉన్నది మంచి ఆటిట్యూడ్. ఆటిట్యూడ్ కాదు అని. నాకు నచ్చిన పని ఏదైనా సరే వెంటనే చేసేస్తా. కానీ నచ్చని పని మాత్రం అస్సలు చేయను. మా అమ్మ నాకు చాలా సార్లు చెప్పేది కోపం తగ్గించుకోవాలని. కాని కోపం తగ్గించుకోవడానికి చాలా ట్రై చేస్తున్నాను.

టెన్త్ క్లాస్ అయ్యాక ఇంటర్ ఆదిత్య జూనియర్ కాలేజ్ భీమవరం లో జాయిన్ అయ్యాను నాకు చాలా ఉన్నాయి. ఆ కాలేజీలో నేను చాలా నేర్చుకున్నా చిన్నప్పటి నుంచి పెద్ద రౌడీ లో ఉండే దాన్ని ఇంటికి వెళ్ళాక కొంచెం అక్కడ నాకు మంచి ఫ్రెండ్స్ దొరికారు నాకు నా లైఫ్ లో బెస్ట్ నెంబర్ ఇచ్చింది ఆదిత్య కాలేజ్ టెన్త్ క్లాస్ వరకు చాలా బాగా చదివి దాని తర్వాత ఇంటికి వెళ్లినప్పటికీ ఆ చదువు కొంచెం తగ్గింది ఎందుకంటే చిన్నప్పటి నుంచి తెలుగు మీడియంలో చదివే ఇంగ్లీష్ మీడియం కొంచెం బాగా ఇబ్బంది పడ్డ తర్వాత కొంచెం బాగా చదవడం వల్ల అలవాటు అయిపోయింది తర్వాత అంతా బాగానే ఉంది కానీ అక్కడ ఎవరికీ తెలియదు నేను తెలుగు మీడియం నుంచి వచ్చారని ఇంగ్లీష్ అని అనుకునేదాన్ని

నా లైఫ్ లో ఏదైనా ఇష్టం లేని సబ్జెక్టు ఉంది అంటే అది మ్యాక్స్ ఒకటే.నాకు మ్యాక్స్ అనే సబ్జెక్టు అసలు నచ్చేది కాదు. ఎందుకో తెలీదు చిన్నప్పట్నుంచి మ్యాక్స్ అంటే చాలా చిరాకు .అయినా సరే సీనియర్ చేద్దాము అని ఇంటర్లో ఎం సి గ్రూప్ తీసుకున్న. తర్వాత ఇంటర్ అయిపోయింది. తర్వాత కరోనా హాలిడేస్ లో వన్ ఇయర్ అయిపోయింది. అప్పుడు

ఇంట్లో చాలా బోర్ కొట్టేది. చాలా బద్ధకం పెరిగిపోయింది. అలా కరోనా హాలిడేస్ లో వన్ ఇయర్ సక్సెస్ ఫుల్ గా వేస్ట్ అయ్యాక మళ్లీ కాలేజస్ ఓపెన్ అయ్యాయి. కరోనావల్ల ఆన్లైన్ క్లాసెస్ పెట్టారు. ఆన్లైన్ క్లాసెస్ గురించి తెలిసిందేగా. ఏమీ అర్థం అవ్వదు. ఇంక డిగ్రీ చేసేద్దామని ఫిక్స్ అయ్యా. భీమవరంలో ఎక్కడైనా జాయిన్ అవుదామనుకున్నా. కానీ బయట సిచువేషన్ బాలేదని గణపవరంలో జాయిన్ అవ్వాల్సి వచ్చింది. స్టార్టింగ్ లోనే డిగ్రీ కాలేజ్ పెద్దగా నచ్చేది కాదు. కానీ ఇక్కడికి వచ్చాక మంచి ఫ్రెండ్స్ దొరికారు. టీచర్స్ కూడా కొంతమంది బాగానే చెప్తున్నారు. ఇంక అలా అలవాటు అయిపోయింది. స్టార్టింగ్లో ఉన్న అంత చిరాకు ఇప్పుడు లేదు. ఇప్పుడు కొంచెం తగ్గింది. ఎందుకంటే కాలేజీలో నాకు మంచి ఫ్రెండ్స్ దొరికారు. అందుకే ఇప్పుడు కొంచెం పర్లేదనిపిస్తుంది.

మా ఇంట్లో నన్ను చాలా బాగా చూసుకుంటారు నా పేరెంట్స్. నేను మా అక్క అంటే నా పేరెంట్స్ కి చాలా ఇష్టం. నన్ను ఎంత బాగా అర్థం చేసుకుంటారో ఇప్పుడు తర్వాత నేను వాళ్ళని అంతకంటే బాగా చూసుకోవాలి అనుకుంటున్నా. నా లైఫ్ లో నాకు ఒక గోల్ పేరెంట్స్ ని లైఫ్ లాంగ్ హ్యాపీగా వాళ్లకి ఏ ప్రాబ్లం లేదు లేకుండా చూసుకోవాలని. నాకు నా పేరెంట్స్ అంటే చాలా ఇష్టం. వాళ్ల కోసం ఏదైనా చేస్తా. నాకు నా ఫ్యామిలీ తర్వాతే ఇంకెవరైనా. నా పేరెంట్స్ నాకు బెస్ట్ లైఫ్ ని ఇచ్చారు. వాళ్ళని ఎప్పుడు మోసం చేయను. నేను ఇప్పుడు ఇలా ఉండటానికి రీజన్ నా పేరెంట్స్. లైఫ్లో ఎప్పటికీ వాళ్ళని వదలను. ఎప్పుడు హ్యాపీగా ఉండేలా చూసుకుంటాను. నన్ను మా అక్కని మా పేరెంట్స్ చాలా గారాబంగా చూసుకుంటున్నారు. చాలామంది అంటారు అమ్మాయిలకు చదివేందుకు మ్యారేజ్ చేసి పంపి చేయాలి కానీ మా పేరెంట్స్ అలా ఎప్పుడూ అనుకోలేదు మమ్మల్ని బాగా చదివించాలి మమ్మల్ని మంచి పొజిషన్లో ఉంచాలి అని అనుకున్నారు అందుకే వాళ్ళు మా మీద పెట్టుకున్న డ్రీమ్స్ అన్ని మేము నిజం చేసే వాళ్ళని హ్యాపీ గా ఉంచాలనేది నా డ్రింక్ ఇలా చెప్పుకుంటూ వెళితే ఇంకా చాలా ఉన్నాయి.అమ్మ అస్తమానం చెప్పేది చిన్నప్పటి నుంచి నాకు చాలా అల్లరి ఎక్కువ అని. పాపం మా అక్క సైలెంట్ గానే ఉండేది. నేను బాగా అల్లరి చేసేదాన్ని. నిజం చెప్పాలంటే అల్లరి ఇప్పటికీ పోలేదు. నేను స్కూల్లో ఉన్నప్పుడు టీచర్స్ తో చాలాసార్లు గొడవ పెట్టుకున్నాను. అలాగే డిగ్రీ కి వచ్చాక కూడా కొంతమంది టీచర్స్ తో గొడవ పెట్టుకున్న. నేను డిగ్రీ కి వచ్చాక కొంత మంది టీచర్స్ నాకు బాగా అలవాటైపోయింది .కానీ తర్వాత టీచర్స్ ట్రాన్స్ఫర్ అయిపోయారు .వాళ్ళ ట్రాన్స్ఫర్ కొత్త టీచర్ కొత్త కొత్త టీచర్స్ కూడా బానే అలవాటైపోయింది. అసలు నాకు ఈ డిగ్రీ కాలేజ్ నచ్చలేదు స్టార్టింగ్ లో. ఎందుకు డిగ్రీ కాలేజీలో జాయిన్ అయ్యారా బాబు అనుకున్నా కానీ తర్వాత ఇక్కడ చాలా మంచి ఫ్రెండ్స్ దొరికారు వాళ్ళు ఇద్దరు అయితే బాగా బెస్ట్ ఫ్రెండ్స్ అయిపోయారు ఇప్పుడు అనిపిస్తుంది నాకు ఒక వేళ ఏ కాలేజీలో జాయిన్ అవ్వవా పోతే ఇంత మంచి ఆణిముత్యాలే నా ఫ్రెండ్స్ ని మిస్ అయ్యేదాన్ని ఏమో అని అనిపిస్తుంది.

నా లైఫ్ లో నా బెస్ట్ ఫ్రెండ్స్ ఏం చేస్తారు నా లైఫ్ లో న బెస్ట్ ఫ్రెండ్ మెయిన్ కీ రోల్ నీ ప్లే చేస్తారు.న లైఫ్ లో న బెస్ట్ ఫ్రెండ్స్ లేకపోతే నా లైఫ్ ఇంకొలాఉండేదేమోఅనిపిస్తుంది.న బెస్ట్ ఫ్రెండ్స్ అందరు జతిరత్నలే . నాఫ్రెండ్స్ వల్లా నవ్వాను ఏడ్చాను వాళ్లతో గొడవ పడ్డాను మళ్ళీ కలిసి పోయే వాళ్ళం కానీ బెస్ట్ ఫ్రెండ్స్ లేని లైఫ్ వాటర్ లేని ముక్కలాగా వాడిపోయి వీక్ గా ఉంటది ఏదో పోలిక బాగుంది కదా అని వాడేసి నచ్చకపోతే వదిలేయండి అసలు నా లైఫ్ గురించి ఎలా రాయాలి అని అసలు అనుకోలేదు కానీ మా తెలుగు సార్ చాలా రోజుల నుంచి రాయమని చెప్తున్నారు అందుకే మన లైఫ్ లో ఏముంటాయి అంతా నార్మల్గానే ఉంటుంది కానీ రాయడానికి ఇంట్రెస్ట్ చాలా కానీ మా సార్ వదిలేట్టు లేదు అని రాయాల్సి వచ్చింది మళ్ళీ ఇప్పుడు రాయకపోతే సార్ నన్ను ఎక్కడ తక్కువగా చూస్తారు అని రాస్తున్న మళ్ళీ రాకపోతే సార్ ఫీల్ అవుతారు మళ్ళీ నేను బెడ్ స్టూడెంట్ అనుకుంటారేమో అని మొత్తం మీద ఏదో నాకు గుర్తు వచ్చింది ఇలా రాసేసా. అసలు ఎలా స్టార్ట్ చేయాలి కూడా అర్థం అవ్వలేదు. కానీ అలా అలా అలా వస్తున్న ఇంకా అలా చెప్పుకుంటూ వెళితే చాలా వస్తాయి. నాకు హీరో పవన్ కళ్యాణ్ అంటే చాలా ఇష్టం . పవన్ కళ్యాణ్ రీల్ లైఫ్ లోనే కాదు రియల్ లైఫ్ లో కూడా చాలా బెస్ట్ హీరో. ఎప్పటికైనా పవన్ కళ్యాణ్ ని సీఎంగా చూడాలని అనుకుంటున్నా.నాకు నా లైఫ్ లో పెద్దగా కోరికలు ఏమీ లేవు. నా పేరెంట్స్ ని లైఫ్ లాంగ్ హ్యాపీగా చూసుకోవాలి. Money earn చేసి అందరికీ హెల్ప్ చేస్తూ ఉండాలి. ఇవినాకు ఉన్న కోరికలు.ఇప్పటివరకు చాలా

రాసేసా అని అనుకుంటున్నా. ఇక్కడతో ఇంకా రాయడం ఆపుదం అని అనుకుంటున్నాము. ఎందుకంటే ఇప్పటికే చాలా రాసేసా అని అనుకుంటున్నా. ఏదైనా లిమిట్ గా ఉంటేనే చూసేవాళ్ళకి చదవడానికి కొంచెం బాగుంటుంది అనుకుంటున్నా. ఏదైనా ఓవర్ గా ఉంటే ఏది బాగుండదు. ఇప్పటి వరకు నేను రాసిందంతా చదివితే మీకు నేను కొంచెం అర్థం అయ్యే ఉంటుంది అని అనుకుంటున్నాను.

నేను రాసిన దానిలో గ్రామర్ మిస్టేక్స్ అంటే పట్టించుకోకండి చూసి చూడనట్లు వదిలేయండి . అసలు మీనింగ్ అర్థం అవ్వకపోతే పట్టించుకోకండి. ఏదో చెప్పాలి కాబట్టి చెప్పాను. ఇప్పటివరకు నేను రాసిన స్టోరీ ఎంత చాలా ఓపిగ్గా చదివిన అందరికీ థాంక్స్. ఇంత రాసి ఆపేసింది ఏంటి అని అనుకోకండి. ఇంకా గుర్తు రావట్లేదు . అందుకే ఆపేశాను. సరే మరి ఉంటా. అందరూ హ్యాపీగా నవ్వుతూ లైఫ్ ని ఎంజాయ్ చేస్తూ ఉండాలని కోరుకుంటున్నా.

## నేను–నా జ్ఞాపకాలు

సరిపల్లి మౌనిక II బి.యస్సీ BZC

ప్రభుత్వ డిగ్రీ కళాశాల గణపవరం ఏలూరు జిల్లా

నా పేరు సరిపల్లి మౌనిక. నేను జులై 1వ తేదీన 2003 వ సంవత్సరంలో జన్మించాను . నా తండ్రి పేరు సరిపల్లి సుదర్శన్ నా తల్లి పేరు విజయ కుమారి వారు సంతోషంగా ఇద్దరు వ్యక్తులు మా అమ్మా నాన్న మా అమ్మ ఎప్పుడూ చెబుతూ ఉంటుంది నేను కడుపులో పడగానే నేను ఎలా ఉంటా అమ్మాయి పుడుతుందదాలేకపోతే అబ్బాయి పుడతాడా అని మాట్లాడుకునేవారు అంటానా జననాన్ని గురించి తొమ్మిది నెలలు తన కడుపులో మోసి అప్పటినుంచేనన్ను ఇష్టపడే తనకు అన్నీ మర్చిపోయి తన ఆవేదనను మరిచిపోయి తన నొప్పిని ఆవేదనను మర్చిపోయి తన ముఖంలో వచ్చిన నవ్వుతో నన్ను తన ఒడిలోకి తీసుకున్నఈ సంఘటనను మా అమ్మ ఇప్పటికీ చెట్టు గానే ఉంటుంది తను నాకు అమ్మ కన్నా స్నేహితురాలిగా నే ఎక్కువ ఉంది నాకు ఉన్న బాధలన్నీ సంతోషాలని ఏ విషయాన్ని అయినా తనతో చెప్పుకునే స్వతంత్రాన్ని ఇచ్చిన మా అమ్మకు నేను తిరిగి ఏం చేసినా తక్కువే. మా కోసం తన సంతోషాన్ని వదులుకొని కువైట్ వెళ్లి కష్టపడుతుంది. నాకు ఎంతో ఇష్టమైన మా డాడీ నేను ఎప్పుడూ నాన్నఅయితే పిలవలేదు కానీ నాకు నాన్న అని పిలవడం నీ ఇష్టం నేను పుట్టిన తర్వాత మొదటి ఆడపిల్లని కదా నువ్వు చాలా గారాబంగా ముద్దుగా పెంచారు.

నేను బుడిబుడి అడుగులు వేస్తూ చేస్తుంటే నువ్వు చాలా ఆనందపడే వాడివి నాన్న మా డాడీ కార్ డ్రైవర్ చిన్నప్పటి నుంచి నేను కారులోనే ఎక్కువగా తిరిగే నువ్వు నన్ను ఎక్కువగా తిట్టేవాడు నీ కష్టం ఎంత ఉన్నా మాకు మాత్రం సంతోషాన్ని ఇచ్చావు కష్టం విలువ తెలియకుండా నా కంటే ముందుగా పుట్టిన మా అన్నయ్య విషయానికి వస్తే నాకు ఊహ తెలిసినప్పటి నుంచి మా డాడీ నన్ను ఎత్తుకొని అలాగే మా అన్నయ్య కూడా నన్ను అంత అపురూపంగా చూశాడు నేను మా స్నేహితులతో కంటే ఎక్కువగా చాలా టైంఉంది బహుశా అందుకేనేమో నాకు చాలా గౌరవం ఇస్తారు. ఇప్పటికీ నా మీద చాలా నమ్మకం.

నా జీవితంలో నా సైకోపిల్ల నా టామ్ మా చెల్లి అన్నయ్య తరువాత నేడు ఎక్కువ టైం ఉండే మా చెల్లి తోనే అది నేను ఎప్పుడూ టామ్ అండ్ జెర్రీ కొట్టుకుంటూనే ఉంటాము దాన్ని ఏడిపిస్తూ నేను నవ్వుకుంటూ నేను పెద్దదాన్ని అనే విషయాన్ని ఎప్పుడూ మా మధ్య ఉంటూనే ఉండదు అది ఎలా ఉన్నా నేను దానికి దాని మీద ప్రేమ మాత్రం అలానే ఉంటుంది అది విషయానికి వస్తే నాకు అంగనవడి నుంచి 10వ తరగతి వరకు ఉన్న బెస్ట్ ఫ్రెండ్ నాగమణి ఇంటి దగ్గర వీళ్ళందరూ ఉంటే స్కూల్ లో మాత్రం అదే నా ప్రపంచం నా ప్రతి విషయంలోనూ అది తోడుగానే ఉంది ఇంకా నా చదువు విషయానికి వస్తే చిన్నప్పటి నుండి బాగా చదువుతానన్నాపేరు ఉండేది.

మా టీచర్లు కూడా చాలా ఇష్టపడేవారు ముఖ్యంగా అనురాధ మేడమ్ కి నేనంటే చాలా ఇష్టం.1 వ తరగతి నుంచి 5వ తరగతి వరకు క్లాస్ లీడర్ నేనే. అప్పుడు నేను స్టేజ్ పర్ఫామెన్స్ లో ఎక్కువ డాన్సులు పాటలు నాటికలు ఏదైనా ముందే ఉండేదాన్ని. క్లాస్ ఫస్ట్ కోసం నలుగురు కలిసి పోటీ పడేవాళ్ళం. సిద్ధార్థ , సునీల్ ,నాగమణి ,నేను ఉండడానికి కలిసే ఉన్నా

చదువు విషయంలో మాత్రం తగ్గేదేలా అన్నట్టు ఉండేవాళ్ళం. వాళ్లతో చేసిన ప్రతి విషయం ఆడుకున్న ప్రతి ఆట ఇప్పటికీ ఒక మంచి జ్ఞాపకం. ఇంకా ఆరు నుంచి పదవ తరగతి వరకు సరదాగానే ఉండేది. కాకపోతే ఎక్కువ ఒంటరిగానే ఉండే దాన్ని.

నేను ఆరు నుంచి పదవ తరగతి వరకు నాకు బాగా గుర్తుండిపోయిన విషయం ఒక్కటే.ఒక అబ్బాయితో మాట్లాడేదాన్ని కాదు. నాకు ఉన్న అందరూ అమ్మాయి స్నేహితులే. ఇంకా అలా చదువుతుండగా తలపోటు అనేది మొదలయ్యింది. రాత్రి పగలు పడుతూనే ఉండేదాన్ని. దాని గురించి నెలలు నెలలు స్కూల్ కి కూడా వెళ్ళేదాన్ని కాదు. కొన్నాళ్ళకి అది దారికి వచ్చాక మళ్లీ స్కూల్ కి వెళ్లేదానిని. నాకు స్కూల్లో మా దుర్గా మేడం తెలుగు మేడం అంటే బాగా ఇష్టం. ఆ మేడం పద్యం పాడుతుంటే అలానే వినాలని అనిపించేది. తెలుగు మీద ఇష్టం ఆవిడని చూశాకే పెరిగింది. ఇంకా తరువాత నాకు మా రాంబాబు సార్ అంటే చాలా ఇష్టం. ఆయన ఎక్కడ చూసినా సరే ఎంతమందిలో ఉన్నా నన్ను పేరుపెట్టి పిలిచేవారు. చదువులోనే కాదు ఏ విషయంలో అయినా సరే నన్ను పాల్గొనమనేవారు. నాకు నా పేరు మొత్తం కాకుండా మౌని అని పిలిస్తేనే ఇష్టం. అలా నాకు దగ్గర అయిన వాళ్లు పిలిచేవారు. ఇంకా పదవ తరగతి పరీక్షలు దగ్గరకు వచ్చాయి. ఇంక ఆ హడావిడిలో అలా పరీక్షలు టెన్షన్లో పరీక్షలు రాసేశాం.

వేసవికాలంలో సెలవులలో రిజల్ట్స్ వచ్చాయి. ఊహించనంతగా రాకపోయినా రిజల్ట్ బాగానే వచ్చింది. ఇంటర్ అడ్మిషన్లు మొదలయ్యాయి. బైపిసి తీసుకుందామని ఫిక్స్ అయ్యా. మా అమ్మని తీసుకుని కాలేజీకి వెళ్ళాను . నాకు అప్పుడు ఒక అమ్మాయి పరిచయం అయింది. మొదటి సారి దానితో జాయిన్ అయినా. చాలా రోజుల తర్వాత కాలేజీకి వెళ్ళా. అంతా కొత్త ఫ్రెండ్స్. ఎటుచూసినా మనం అప్పుడు చాలా సైలెంట్ గా ఉండేదాన్ని. ఎవరితోనూ అంతగా మాట్లాడేదాన్ని కాదు.

నాకు పదవతరగతి స్నేహితురాలు గొల్లమ్మ ఇంకా స్వరూపతోనే ఎక్కువగా ఉండేదాన్ని. మిగిలిన వాళ్ళందరూ పరిచయం ఉన్నారు కానీ అంతగా ఎవరితోనూ ఉండేదాన్ని కాదు. నేను మాట్లాడడం మొదలు పెట్టేలా చేశారు. నా ముఖంలో ఎక్కువ సంతోషాన్ని తీసుకువచ్చారు . నేను నాకంటే ఎక్కువగా ఆలోచించేంతగా మార్చేశారు. ఇంకా మా ఇంటర్ అంతా చదువులో ఒకరితో ఒకరు పోటీ పడుతూనే ఉంటాం .మా టీచర్లు అందరూ చాలా బాగా చెప్పేవారు.అంతల దగ్గరుండి చదివించేవారు. ఇంటర్ రెండు సంవత్సరాలు బాగా చదివే వాళ్ళం. మంచి మార్కులతోనే పాస్ అయ్యానువా జీవితంలో నేను బాగా ఎంజాయ్ చేసినా.

ఆనందంగా అందరితో గడిపిన కాలం అది . అయితే ఇప్పుడు మనస్ఫూర్తిగా అయితే ఏది చేయడం లేదు. నేను నేను బాగా మిస్ అయ్యాను కానీ మళ్ళీ తిరిగి చూడలేకపోతున్న. తరువాత కరుణ ఎక్కువవడంతో లాక్డౌన్ జీవితంలో సంతోషాన్ని ఇచ్చింది. దానికంటే కూడా ఇచ్చింది కరుణ. అలా తర్వాత డిగ్రీ జాయిన్ అయ్యాను . సరే మళ్లీ మామూలు రోజులు వస్తాయి అనుకున్న కానీ మళ్లీ కరుణ సెకండ్ డే వచ్చింది. అతి కష్టం మీద మొదటి అది కూడా అన్ని సబ్జెక్టులు క్లియర్ చేశారు దాని తర్వాత సెకండ్ సెమిస్టర్ స్టార్ట్ అయింది ప్రాక్టికల్స్ రికార్డులు అన్నీ ఒకదాని తర్వాత మరొకటి అయిపోయాయి. సెకండ్ సెమిస్టర్ కూడా బాగానే రాసేసాం.ఇంకా డిగ్రీ స్నేహితుల విషయానికి వస్తే చాలా మంది దగ్గరయ్యారు. తేజ స్వాతి వసంత దుర్గా ... చాలామంది స్నేహాన్ని మరింత అందంగా మార్చారు. ఇప్పటి వరకూ నా జీవితంలో జరిగిన సంఘటనలు అయితే ఇవి ఇక ముందు ఏం జరుగుతుందో???

## నా జీవిత కథ

సాయి మేఘన II బి.యస్సీ MPC

ప్రభుత్వ డిగ్రీ కళాశాల గణపవరం ఏలూరు జిల్లా

అది 2002 సంవత్సరం మధ్యాహ్నం వేళ లో పురిటి నొప్పులతో బాధపడుతున్న అమ్మ కడుపున ఒక అమ్మాయి ఎదురుకాళ్ళతో పుట్టింది . అమ్మాయి ఎవరో కాదు నేను .తల్లి కడుపు నుంచి బయటకు వచ్చిన నేను ఎన్నో ఆశలతో ఏడుస్తూ మొదటిసారిగా కళ్ళు తెరిచి నా చుట్టూ ఉన్న ప్రపంచాన్ని చూసిన రోజు .ఎందరో బంధువులు కళ్ళల్లో ఆనందం తెచ్చిన రోజు . అమ్మ తన నొప్పులను , బాధలను మర్చిపోయి నన్ను ప్రేమగా గుండెలకు హత్తుకుంది . ఈ విధంగా నా జీవిత ప్రయాణం

మొదలైంది . నేను పుట్టి కొన్ని నెలలు గడిచిపోయాయి .అమ్మ నా మీద చూపే ప్రేమ రోజురోజుకీ పెరగడం మొదలైంది . నేను నోరు విప్పి మొదటిసారిగా పిలిచిన పదం "అమ్మ " . ఆ పిలుపు విన్న అమ్మ కళ్ళల్లో నీ సంతోషాలకి అవధులు లేవు. మెల్లమెల్లగా బుడిబుడి అడుగులు వేయడం మొదలుపెట్టాను.తర్వాత నాకు సాయి మేఘన అని పేరు పెట్టారు. నా జీవిత ప్రయాణం మొదలైంది . కొన్ని సంవత్సరాలు గడిచాక అమ్మ నా తమ్ముడికి జన్మనిచ్చింది . మా ఇద్దరినీ చిన్న వయసులో చూసుకోవడానికి మా అమ్మకు చాలా కష్టమయ్యేది . ఏమీ తెలియని వయసులో నేను నా తమ్ముని కొట్టేదాన్ని అంట .ఆ బాధలు భరించలేక మా అమ్మమ్మ నన్ను వాళ్ళ ఇంటికి తీసుకువెళ్లి దాదాపు కొన్ని సంవత్సరాలు నా ఆలనాపాలనా చూసుకునేది . అమ్మమ్మ వాళ్ళ ఇంటిదగ్గర పెద్ద మావయ్య చిన్న మావయ్య ఉండేవారు. వాళ్ళు నన్ను చాలా బాగా చూసుకునే వారు .

నా విద్య ప్రారంభం జరిగింది . ప్రతి రోజు మా మామయ్య నన్ను తన బండి మీద బడికి తీసుకువెళ్లి తీసుకువచ్చే వాడు. తర్వాత మళ్లీ మా ఇంటికి వచ్చేసాను . చిన్న వయసులోనే అమ్మమ్మ దగ్గర ఉండటం వల్ల అమ్మమ్మ మీద విపరీతమైన ప్రేమ నాకు. జీవితంలో నాకు దక్కిన గొప్ప వరం మా వాళ్ళు . అమ్మ నన్ను చాలా బాగా చూసుకునేది నా అవసరాలు అన్నీ తీర్చేది .అందుకే ఏమో అమ్మమ్మ అంటే విపరీతమైన ప్రేమ .ఒక్కో సమయంలో తల్లిపాలు కోసం ఏడుస్తూ నన్ను చూసి ఏమి చేయాలో అర్థం కాక చాలా బాధ పడేది అంట మా అమ్మమ్మ .నా ఆకలి తీర్చడం కోసం నాకు డబ్బా పాలు తాగించేది అంట .ఆ పాలతో నా బుజ్జి పొట్టను నింపుకునే దాన్ని అంట నాకు ఈ విషయాన్ని మా అమ్మమ్మ చెప్పింది .మా పెద్ద మావయ్య కు కూడా నేనంటే చాలా ఇష్టం .చిన్నప్పుడు అసలు మావయ్య ను వదిలి ఉండేదాన్ని కాదంట .ఈ విషయాలు అన్నీ మా అమ్మమ్మ నాకు చెప్పింది .ప్రేమగా నన్ను చూసుకున్న మా అమ్మమ్మ అంటే నాకు ప్రాణం .అమ్మమ్మ వాళ్ళ ఇంటి నుంచి మా ఇంటికి వచ్చిన ప్రతి సారి అమ్మ మీద బెంగ పెట్టుకుని దాన్ని .తినడం మానేయడం ఏడవడం లాంటివి చేసేదాన్ని .పెంచిన ప్రేమ బలం ఏమో మా అమ్మమ్మ కూడా చాలా బాధ పడేది . ఇలా నా ఈ మానవ జన్మలో నాకు దొరికిన గొప్ప వరం వాళ్లు .

అమ్మమ్మ నాకు ఎప్పుడూ ఒకటి చెప్తూ ఉండేది బాగా చదువుకొని నీ కాళ్ల మీద నువ్వు నిలబడు అని .అప్పటి నుండి నాకు చదువు మీద ఆసక్తి పెరిగింది . నాకు గుర్తున్నంత వరకు నా మూడవ తరగతి ప్రయాణం సరిపల్లె స్కూల్ లో మొదలైంది . స్కూల్ నాకు ఎన్నో జ్ఞాపకాలను ఇచ్చింది . ఎందరో కొత్త వ్యక్తులను పరిచయం చేసింది . అదేవిధంగా నాకు ఈ మూడవ తరగతి పరిచయమైన వాళ్లలో అత్యంత ముఖ్యమైన అమ్మాయి లీల . ఆ వయసులో తనే నాకు అత్యంత ముఖ్యమైన స్నేహితురాలు . ఇంకా చాలా మంది స్నేహితులు ఉండేవారు కానీ నాకు లీలా అంటే ఉన్న వాళ్లందరికీ కంటే ఎక్కువ ఇష్టం .

లీలా వాళ్ళ ఇల్లు మా బడికి ఎదురుగానే ఉండేది . మేము అందరం మధ్యాహ్న భోజన సమయంలో అన్నం తిన్నాక లీల వాళ్ళ ఇంటికి వెళ్లి ఆడుకొని గంట మోగేసరికి స్కూల్ లోకి వచ్చే చేసేవాళ్ళం .లీలా వాళ్ళ కుటుంబ సభ్యులు చాలా మంచివారు .నేను చదివే బడిలోనే మా తమ్ముడు రెండవ తరగతి చదివే వాడు .వాడికి చదువు మీద ఆసక్తి తక్కువ. ఎప్పుడూ బడిలో ఏడుస్తూనే ఉండేవాడు .అలా సాగుతున్న మా జీవితాల్లోకి కొన్ని మార్పులు వచ్చాయి .మాకు చినరామచంద్రాపురం కాలనీలో ఇళ్ల స్థలం వచ్చింది .ఇంటి పని అంతా పూర్తయ్యాక కొత్త ఇంటిలోకి అడుగు పెట్టాము .ఇంటి చుట్టూ పచ్చని వాతావరణం బాగా నచ్చింది .ఇరుగు పొరుగు వారు అంతా మాతో బాగా కలిసిపోయారు .మాతో పాటు మా ఇంట్లో నానమ్మ తాతయ్య కూడా ఉండేవారు మాది ఒక మధ్యతరగతి కుటుంబం. నాన్న చేపలు పట్టుబడి కి వెళ్లేవాడు. చాలా ఆనందంగా ఉండేవాళ్ళం మధ్య మధ్యలో గొడవలు వస్తూ ఉండేవి అయినా సర్దుకుని ఉండి పోయే వాళ్ళం .మా ఇంటికి దగ్గరలో ఉన్న బడిలో తదుపరి చదువుల కోసం చేరాను .శ్రద్ధగా చదువుకునే దానిని ఆ రోజుల్లో నాకు ధైర్యం ఎక్కువగా ఉండేది. డ్రాయింగ్ కూడా బాగా వేసేదాన్ని .ఒక సంఘటన నన్ను ఒక్కసారిగా భయానికి గురి చేసింది.

మా కొత్త ఇంటికి ముందు భరతం కట్టారు ఆ రోజుల్లో మా అమ్మ పొయ్యి మీద వంట చేసేది ఒకసారి మా కాలనీలో నీళ్లు వదలలేదనీ మా అమ్మ మా బట్టలు ఉతకడానికి కాలనీ దగ్గరలో ఉన్న కాలువ కు వెళ్ళింది. ఆ సమయంలో మా అమ్మ ఆ కట్టెలపొయ్యి సరిగ్గా ఆడకపోవడం వల్ల గాలికి పోయే అంటుకుపోయి ఉంది వస్తువులు కాలిపోయాయి .అదృష్టవశాత్తు

ఇంట్లో ఎవరు ఈ విషయాన్ని ఒక వ్యక్తి చెప్పాడు .ఆ క్షణం నా గుండె ఒక సెకను పాటు ఆగినట్లు అనిపించింది అమ్మ కు ఏమైనా అయిందా అంటూ ఏడుస్తూ భయంతో ఇంటికి వచ్చాను .కొంచెం ప్రాణం లేచి వచ్చినట్టు అనిపించింది ఈ సందర్భం మాకు చాలా జాగ్రత్తగా ఉండాలి అనే విషయాన్ని నేర్పించింది అలా ఒక ప్రమాదం తప్పింది .అలా కొన్ని సంవత్సరాలు గడిచాయి .నేను పై చదువుల కోసం మా ఊరిలోనే ఉన్న ప్రభుత్వ బాలికల పాఠశాలలో చేరాను .అక్కడ కేవలం అమ్మాయిలు మాత్రమే ఉండేవారు అలాగే అందరూ ఉపాధ్యాయురాలు మాత్రమే పాఠాలు బోధించేవారు అక్కడ దాదాపు ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు చదివాను .ఆ నాలుగు సంవత్సరాల ప్రయాణంలో ఎన్నో నేర్చుకున్నాను ఎన్నో జ్ఞాపకాలు పోగు చేసుకున్నాను నాకు ప్రేరణ చాలా ఎక్కువగా లభించింది.

ఆ వయసులో చదువుతోపాటు ఆటలు కూడా ఉండేవి ఎంతైనా ఆ వయసులో లభించిన జ్ఞాపకాలు ఎప్పటికీ మరువలేనిది .ఈ పాఠశాలలో దాదాపుగా వెయ్యికి పైగా నే అమ్మాయిలు ఉండేవారు .మా ఒక్క తరగతి గదిలోనే150కిపైగా ఉండేవారు అలా అలా నేను పదవ తరగతి లోకి అడుగు పెట్టాను .ఆ రోజుల్లో పదవతరగతి అంటే అస్సలు ఊపిరి పీల్చుకోవడానికి సమయం ఉండేది కాదు ఎప్పుడూ చదవడం ఓట్లు రాయడం ప్రాజెక్ట్ వర్క్ పూర్తి చేయడం అసైన్మెంట్లు రాయడమే సరిపోయేది. వీటితోపాటు పబ్లిక్ ఎగ్జామ్ ఒత్తిడి ఒకటి మాకు చాలా ఎక్కువగా ఉండేది .స్టడీ అవర్స్ కూడా పెట్టేవారు ఎక్కువ సమయం చదువుకి కేటాయించేవారు మా పాఠశాలలో చాలా పెద్ద ఆట స్థలం ఉంటుంది దాని లో ప్రతి శనివారం ఆటలు ఆడుకునేవాళ్లం. ఆ పదవ తరగతి లోనే ఆడుకోవడం ముగిసింది.

తర్వాత అందరూ మమ్మల్ని పరీక్షకు సిద్ధం చేశారు. ఏదో తెలియని భయం ఎలా రాస్తాము అని .పరీక్షలు దగ్గర పడే కొద్దీ భయాన్ని పక్కనపెట్టి చదువు మీద ఇంకా ఎక్కువ శ్రద్ధ పెట్టేదాన్ని.అసలు నిద్ర పోవడం చాలా తక్కువ రాత్రి 11 వరకు చదవడం ఉదయాన్నే లేవడం చేసేదాన్ని ఇలా నిద్రలేకుండా చదవడానికి కారణం నా మీద నమ్మకం పెట్టుకున్న వారి నమ్మకాన్ని నిలబెట్టడం .ఎంతో కష్టపడి పరీక్షలు అన్ని విజయవంతంగా రాశాను. పరీక్షలు ముగిసి ఏదో తెలియని భయం ఫలితం ఎలా ఉంటుందో అని .అందరూ ఎప్పుడా ఎప్పుడా అని ఎదురు చూస్తున్న రోజు రాగానే వచ్చింది అదే మా పరీక్ష ఫలితాల రోజు ఫలితాలు వచ్చాయి. అని వినగానే గుండెల్లో ఏదో తెలియని అలజడి ఫలితాలు చూశాను. 9.8 వచ్చింది ఇప్పటివరకు మా పాఠశాలలో ఎవరికీ ఆ మార్పులు రాలేదు అంట .నా కష్టానికి ప్రతిఫలం దక్కింది మా అమ్మ నాన్న బంధువులు అందరూ చాలా సంతోషించారు .అన్ని మార్కులు వచ్చిన నాకు ఆనందంగా అనిపించలేదు. 10/10 వస్తాయి అని చాలా ఆశ పడ్డాను నా కన్నా ఎక్కువ మార్కులు వచ్చాయి ఏమో అని ఒకవైపు భయం ఇంతలో మా తెలుగు చెప్పే మేడం నాకు ఫోన్ చేశారు .నన్ను మెచ్చుకున్నారు. మా తల్లిదండ్రులతో మాట్లాడారు వాళ్ళని చాలా పొగిడారు .వారి మాటల్లోనే తెలిసింది. వారు ఎంత ఆనందంగా ఉన్నారు . ఒకసారి పాఠశాలకు రమ్మన్నారు . నన్ను బాగా మెచ్చుకున్నారు . ఒకసారి అయితే మొత్తం ఉపాధ్యాయులు అందరూ హఠాత్తుగా మా ఇంటికి వచ్చారు . మా తల్లిదండ్రులతో మాట్లాడి వాళ్ళు ఎంత సంతోషపడుతున్నారు చెప్పారు. కుటుంబంతో కొంత సమయం గడిపి వెళ్లిపోయారు. నేను ఎప్పటికీ మర్చిపోలేని ఒక మధుర జ్ఞాపకం .ఇప్పటికీ ఈ విషయం గుర్తు వచ్చిన ప్రతిసారి నా ముఖంలో ఒక చిరునవ్వు వస్తుంది . వాళ్లు నా పైన చూపించినప్రేమగుర్తొస్తుంది. .

తరువాతి చదువుల కోసం మా గణపవరం లోనే ఉన్న ఒక ఇంటర్ కాలేజీలో చేరాను అక్కడ నేను MPC గ్రూపు తీసుకున్నాను ఇక్కడ కూడా ఎన్నో జ్ఞాపకాలు ఏర్పడ్డాయి.ఇంటర్ కాలేజీ లో కూడా నాకు చాలా సపోర్ట్ ఇవ్వడానికి ఒక మేడం వుండేవారు ఆవిడ ఎవరో కాదు సురేఖ మేడం .నా ఈ జీవితంలో మర్చిపోలేని మరొక వ్యక్తి .సురేఖ మేడం భౌతిక శాస్త్రంలో గొప్ప మేధావి అసలు చాలా బాగా చెప్పేవారు మమ్మల్ని బాగా అర్థం చేసుకునే వారు మాకు చాలా సపోర్ట్ ఎప్పటికీ మర్చిపోలేని జ్ఞాపకాలు అందించింది .అక్కడ మాకు రసాయనశాస్త్రం బోధించడానికి తెలుగుకి ప్రతిభ మేడం గణితశాస్త్రానికి సౌజన్య మేడం ఉండేవారు. మా గ్రూప్ కి సంబంధించిన వారే కాకుండా ఇతర గ్రూపుల మేడం సార్లు కూడా మాతో బాగా మాట్లాడే వారు .వారిలో మొదటి వారు జువాలజీ మేడం.ఈ మేడం మా సౌజన్య మేడం లాగా ప్రతిరోజు అసైన్మెంట్లు

పెట్టేవారు. పాపం మా బైపిసి స్నేహితులు వారిని బాగా తిట్టుకునే వారు.కానీ చాలా త్వరగానే వాళ్ళకి అర్థ మయింది. అంతా మన మంచికే.

అలాగే బాటనీ సర్ ఉండేవారు .ఈ సార్ మాకు సౌజన్య మేడం రానప్పుడు వచ్చే వారు ఎక్కువగా నవ్విస్తూ ఉండే వారు.చాలా బాగా మాట్లాడుతారు మంచి విషయాలు చెబుతారు. నన్ను మేఘసందేశం అని పిలిచేవారు. ఈ సార్ మాకు వస్తున్నారు అని తెలిస్తే మేము పుస్తకాన్ని పక్కన పెట్టేసి చెప్పేవి మాత్రం వినేవాళ్ళం .అంతేకాకుండా చాలా ఆనంద పడేవాళ్ళం కూడా మా సురేఖ మేడం మమ్మల్ని సొంత పిల్లల్లాగా చూసుకునేవారు .ఒక్కోసారి మేడం మేడం పీరియడ్లో గేమ్ ఆడుకున్నాము .ఈ విషయం గుర్తుకొచ్చిన ప్రతిసారి చాలా ఆనందం కలుగుతుంది .కొన్ని సందర్భాలలో తుంటరి పనులు చేసిన సందర్భాలు కూడా ఉన్నాయి.

మా ఫిజిక్స్ ల్యాబ్ కి ఎదురుగా ఒక మామిడి చెట్టు ఉండేది ఒకసారి మేము అందరం కలిసి దొంగచాటుగా మామిడికాయలు రాళ్లతో కొట్టి కలిసి కూర్చుని మేము అంతా కలిసి కూర్చుని ముక్కలుగా చేసుకుని తిన్నాము. అప్పుడు ప్రిన్సిపాల్ మేడం సిసి కెమెరా లో చూసి మా సురేఖ మేడం ని తిట్టారు అంట .అప్పుడు మేడం వచ్చి మమ్మల్ని బాగా తిట్టారు కూడా .ఇలా ఇంటర్ కాలేజీ లో ఎన్నో జ్ఞాపకాలు ఉన్నాయి .ఎన్నో ఆనందాలు ఎన్నో బాధలు ఎదురయ్యాయి.

ఇంటర్ పరీక్షలు చివరికి చేరుకున్నాము ఒకవైపు పరీక్షల ఒత్తిడి మరొకవైపు కాలేజీ నుండి వెళ్లిపోవాలి అన్న బాధ నన్ను ఎంతో బాధ పెట్టాయి .ఇంతలోనే ఒక కొత్త వైరస్ చైనాలో బయటపడింది.మా పరీక్ష జరుగుతున్న సమయానికి ఆ వైరస్ చైనా లో మాత్రమే ఉండేది .పరీక్షలు ముగుస్తున్న కొద్ది ఆ వైరస్ మెల్లమెల్లగా మనదేశంలోకి వ్యాపించింది. అదే నేడు ప్రాణాలు తీస్తున్న మొత్తం దేశాన్ని చుట్టేసింది .అందరూ ఇంటికే పరిమితం బయట పెట్టాలి అంటే చచ్చిపోతా ఏమో అని భయం.అలా కొన్ని నెలల పాటు ఇంటికే పరిమితమయ్యారు.కొంచం కరోనాతీవ్రత తగ్గాక కాలేజీలు ప్రారంభం అయ్యాయి .

గణపవరం లోని డిగ్రీ కాలేజీలో BSC(MPC) లో చేరాను .కరోనా భయంతోనే మూతిని మాస్క్ తో మూసి చేతులకు శానిటైజర్ రాసుకుని వచ్చేవాళ్ళం. ఒక సెమిస్టర్ వరకు కాలేజీ లో చదువుకున్నా .మరలా కరుణ తీవ్రత పెరగడం మొదలైంది మరలా ఇంటికి పరిమితం అయి ఆన్లైన్ క్లాసులు వినడం మొదలుపెట్టాను.ఈ రెండవ దశలో కెమిస్ట్రీ సార్ ని దూరం చేసింది .మా లో భయం ఇంకా పెరిగింది ఇలా భయంతోనే మొదటి సంవత్సరం పూర్తి చేసి ద్వితీయ సంవత్సరం లోకి అడుగు పెట్టాను ఒకవైపు కరుణ తీవ్రత మరొకవైపు మా ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు బదిలీ వంటి అంశాలు మమ్మల్ని ఒత్తిడికి గురి చేశాయి. చాలా తక్కువ సమయంలోనే పరీక్షలు పెట్టడం ఇలాంటి సందర్భాల్లో వల్ల ఒత్తిడి పెరుగుతూ వచ్చింది.

డిగ్రీ జీవితం మొత్తం కరోనా భయంతోనే గడుస్తుందేమో అని చాలా భయంగా ఉంది . ఇది నా కథ నేను రాసుకున్న ఆత్మకథ మా తెలుగు సార్ ప్రోత్సాహంతో ఈ కధకు శ్రీకారం చుట్టాను. చివరిగా నా కోరిక ఏమిటి అంటే బాగా చదువుకుని నాకు జన్మనిచ్చిన తల్లిదండ్రుల రుణం తీర్చుకోవడం వాళ్ళని సంతోషంగా ఉండేలా చేయడం. ఇదే నా ఆత్మ కథ

## నా అంతరంగం

రమాదేవి. II బి.యస్సీ BZC

ప్రభుత్వ డిగ్రీ కళాశాల గణపవరం ఏలూరు జిల్లా

నా పేరు రమాదేవి. మా అమ్మమ్మ వాళ్ళ ఊరు పేరు శ్రీకాకుళం. అక్కడినుండి మేము, మా అమ్మమ్మగారు అడవికొలను గ్రామంలో నేను పుట్టకమునుపే వచ్చి స్థిరపడ్డారట. నేను గణపవరంలో జన్మించాను. నేను మాఅమ్మకు ఒక్కగానొక గారాబాల కూతుర్ని. మా అమ్మ పేరు దుర్గ. మా అమ్మకు ఇద్దరు చెల్లెల్లు మరియు ఇద్దరు తమ్ముళ్లు. వాళ్ళు చిన్నగున్నప్పుడే మాతాతయ్య గారు చనిపోయారట. పాపం వాళ్ళ కోసం మా అమ్మ చిన్నప్పట్నుంచి కష్టపడుతూనే ఉన్నారు. మా అమ్మ ఆ ఇంటికి పెద్దకూతురవ్వడంవలన ఇంటికి పెద్దరికంగా ఉంటూ ఆ ఇంటిని పోషించేది.

నేను నా మొదటి సంవత్సరంనుండి పదవతరగతివరకు గణపవరంలో ఉన్న"గురజాడ"స్కూల్లో చదివాను. మా అమ్మగారు విదేశాలలో ఉంటూ మా ఇంటిని నడిపేవారు. నేనంటే మా అమ్మకు చాలాఇష్టం. అలాగే మా అమ్మంటే నాకూ

ప్రాణం. చిన్నపటి నుంచి ఏదడిగినా వద్దనేది కాదు. ఏది కావాలన్నా కొనిపెట్టేవారు. నా చదువు మొదలు పెట్టినప్పటినుంచి నాకు బయట ప్రపంచం కూడా అర్థమవ్వడం మొదలయింది.

నాస్కూల్డేస్ అంటే నాకు చాలా ఇష్టం. స్కూల్లో నాఫ్రెండ్స్తో ఆనందంగా గడిపాను. వారితో ఉన్నంతసేపు నాకు సమయం తెలిసేది కాదు. మేమందరం కలిసి పదవతరగతివరకు గురజాడ స్కూల్లో చదివాం. మేము మాస్కూల్కి బస్సులో వెళ్ళేవాళ్లం. అలాగే మా పదవతరగతి పరీక్షలు ఆనందంగా పూర్తిచేశాం. మాఅమ్మ ఇంటర్చదవడానికి కూడా ఒప్పుకున్నారు. మొదటిసంవత్సరం విజయవాడ హాస్టల్లో రొండోవ సంవత్సరం గణపవరం "చాణక్య జూనియర్కాలేజ్ "లో చదివాను. మాఇంటర్ ఉపాధ్యాయులు తోటి విద్యార్థులతో కలిసి ఆనందంగా ఇంటర్పూర్తి చేసుకున్నాం.

మా ఇంటర్చదువు పూర్తయ్యాక "కరోనా" అనే మహమ్మారి కోవిడ్–19 ప్రపంచాన్నేవిలవిలాడించేసింది. అందువలన లొక్డౌన్విధించారు. చాలామంది ప్రజలు అ కరోనాలో మరణించారు. అ లొక్డౌన్రోజుల్లో ఎవరి ఇంట్లో వాళ్ళు ఉన్నారు. ఆ సమయంలో చాలామంది వ్యాపారాల్లో కూడా నష్టపోయారు. అందరు ఇంటికే పరిమితమై పోయారు. తర్వాత కరోనా కివాక్సినేషన్ప్ప్రారిగాయి.

పోలీసులు , డాక్టర్లు వాళ్ళ ప్రాణాలను అడ్డుపెట్టి అందరిని కాపాడారు. ఆలా కరోనా కేసులు తగ్గాక మేము మళ్ళీ కాలేజీకు వెళ్లడం మొదలు పెట్టాం . అక్కడ మాకు కొత్తఫ్రెండ్స్, కొత్త టీచర్స్పరిచయం అయ్యారు. ఆలా డిగ్రీ మొదటి సంవత్సరం పూర్తిచేశాం. మొదటి సంవత్సరం ఉపాధ్యాయులతో కలివిడిగా ఉండేవాళ్ళం. ఆలా మొదటి సంవత్సరం పూర్తిచేశాం. మొదటి సంవత్సరం అయ్యాక మళ్ళీ లొక్డౌన్విధించడం జరిగింది. కొన్ని నెలలు చదువులను ఆపి ఇంటిదగ్గరే ఉన్నాం. కొన్నినెలలు తర్వాత లొక్డౌన్తీసేశారు. మేం మళ్ళీ డిగ్రీ రెండవ సంవత్సరాన్ని కొనసాగిస్తున్నాం. బాగా చదువుకుని మా కళాశాలకు మంచి పేరు తీసుకొద్దామనుకుంటున్నాం. మా పాఠశాల ఉపాధ్యాయులందరూ మాకు బాగా చదువులు నేర్పుతున్నారు. మాకు అన్ని అర్థమయ్యేలా చెప్తున్నారు.

*ముగింపు:* నేను మర్చిపోయిన నా చిన్ననాటి విషయాలను మరియు ఇప్పటివరకు నేను జీవించిన జీవితాన్ని గుర్తు చేసిన మా తెలుగు ఉపాధ్యాయులు డా. G.V.R సర్ కుధన్యవాదాలు.

### అల్లూరి సీతారామరాజు జయంతి :సేకరణ: కనకాంజలి I బి.యస్సీ

భారత స్వాతంత్ర్య చరిత్రలో అల్లూరి సీతారామరాజు (1897 జూలై 4 – 1924 మే 7) ఒక మహోజ్వల శక్తి. ఇతడు జరిపిన సాయుధ పోరాటం స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యాయం. సాయుధ పోరాటం ద్వారానే స్వతంత్రం వస్తుందని నమ్మి, దాని కొరకే తన ప్రాణాలర్పించిన యోధుడు. కేవలం 27 ఏళ్ళ వయసులోనే నిరక్షరాస్యులు, నిరుపేదలు, అమాయకులు అయిన అనుచరులతో , చాలా పరిమిత వనరులతో బ్రిటీషు సామ్రాజ్యమనే మహా శక్తిని ఢీకొన్నాడు.

సీతారామరాజు జన్మదినం 1897 జూలై 4. వారి స్వగ్రామం ఇప్పటి పశ్చిమ గోదావరి జిల్లాలోని మోగల్లు,అయిన విజయనగరం దగ్గరి పాండ్రంగిలో తాతగారైన (మాతామహుడు) మందలపాటి శ్రీరామరాజు ఇంట రాజు జన్మించాడు. రాజును ముద్దుగా చిట్టిబాబు అని పిలిచేవారు. తరువాత సీతమ్మ అనే చెల్లెలు , సత్యనారాయణరాజు అనే తమ్ముడు పుట్టారు.

రాజు తల్లి సూర్యనారాయణమ్మ సంప్రదాయికముగా చదువు నేర్చుకొన్నది. తండ్రి వెంకటరామరాజు స్కూలు ఫైనల్ వరకు చదివాడు. చిత్రకళలోను , ఫొటోగ్రఫీలోను అభిరుచి కలవాడు. 1902లో రాజు తండ్రి రాజమండ్రిలో స్థిరపడి, ఫోటోగ్రాఫరుగా పనిచేస్తూ మంచి పేరు తెచ్చుకున్నాడు. 1908 లో గోదావరి పుష్కరాల సందర్భంగా ప్రబలిన కలరా వ్యాధికి గురై రాజు తండ్రి మరణించాడు.

ఆరవ తరగతి చదువుతున్న వయసులోనే తండ్రిని కోల్పోవడం రాజు జీవితంలో పెనుమార్పులే తీసుకువచ్చింది. స్థిరాదాయం లేక, పేదరికం వలన రాజు కుటుంబం అష్టకష్టాలు పడింది. స్థిరంగా ఒకచోట ఉండలేక వివిధ ప్రదేశాలకు వెళ్ళి

నివసించవలసి వచ్చింది. పినతండ్రి రామకృష్ణంరాజు ఆర్థికంగా ఆ కుటుంబాన్ని ఆదుకునేవాడు. తండ్రి పాలనలేమి రాజు చదువుపై కూడా ప్రభావం చూపింది. ఆ కాలంలో ఆ కుటుంబ జీవన ప్రయాణం అలా సాగింది.

1909లో భీమవరం దగ్గరి కొవ్వాడ గ్రామానికి నివాసం మార్చారు. భీమవరంలో మిషన్ ఉన్నత పాఠశాలలో మొదటి ఫారంలో చేరి రోజూ కొవ్వాడ నుండి నడచి వెళ్ళేవాడు. చదువు మందగించి , ఆ సంవత్సరం పరీక్ష తప్పాడు. ఈ కాలంలో నర్సాపురం దగ్గరి చించినాడ అనేగ్రామంలో స్నేహితుడి ఇంటిలో గుర్రపుస్వారీ నేర్చుకున్నాడు. 1911లో రాజమహేంద్రవరం ఆరవతరగతి, 1912లో తూర్పు గోదావరి జిల్లా రామచంద్రాపురంలో ఏడవ తరగతి ఉత్తీర్ణుడై, 1912లో కాకినాడ పిఠాపురం రాజా పాఠశాలలో మూడవ ఫారంలో చేరాడు. ప్రముఖ కాంగ్రెసు నేత మద్దూరి అన్నపూర్ణయ్య అక్కడ ఆయనకు సహాధ్యాయి. తల్లి , తమ్ముడు, చెల్లి తునిలో ఉండేవారు. తరువాత వారు పాయకరావుపేటకు నివాసం మార్చారు.

రామరాజుకు 14 వ ఏట అన్నవరంలో ఉపనయనం జరిగింది. తరువాత తల్లి , తమ్ముడు, చెల్లి తాతగారింటికి , పాంద్రంగి వెళ్ళిపోయారు. తరువాత విశాఖపట్నంలో నాల్గవ ఫారంలో చేరాడు. అక్కడ సరిగా చదవకపోవడంవల్ల , కలరా వ్యాధి సోకడంవల్లనూ పరీక్ష తప్పాడు. మరుసటి ఏడు నర్సాపురంలో మళ్ళీ నాల్గవ ఫారంలో చేరాడు. ఆ సమయంలో తల్లి తునిలో నివసిస్తూ ఉండేది. అక్కడ కూడా సరిగా చదివేవాడుకాదు. చుట్టుపక్కల ఊళ్ళు తిరుగుతూ కాలక్షేపం చేసేవాడు. పినతండ్రి మందలించడంతో కోపగించి, ఇల్లువదలి, తల్లివద్దకు తుని వెళ్ళిపోయాడు. అక్కడే ఐదవ ఫారంలో చేరాడు. మళ్ళీ అదే వ్యవహారం. బడికి వెళ్ళకుండా , తిరుగుతూ ఉండేవాడు. ఒకసారి ప్రధానోపాధ్యాయుడు కొట్టాడు. దానితో బడి శాశ్వతంగా మానేసాడు.

రాజు కుటుంబం 1918 వరకు తునిలోనే ఉంది. ఆ కాలంలోనే చుట్టుపక్కలగల కొండలు, అడవులలో తిరుగుతూ, గిరిజనుల జీవన విధానాన్ని గమనిస్తూ ఉండేవాడు. ధారకొండ, కృష్ణదేవీపేట మొదలైనప్రాంతాలుచూసాడు. వత్సవాయి నీలాద్రిరాజు వద్ద జ్యోతిష్యం, వాస్తుశాస్త్రం, హఠయోగం, కవిత్వం నేర్చుకున్నాడు. సూరిఅబ్బయ్యశాస్త్రి వద్దసంస్కృతం, ఆ యుర్వేదం నేర్చుకున్నాడు.

చిన్నప్పటినుండి సీతారామరాజులో దైవ భక్తి , నాయకత్వ లక్షణాలు, దాన గుణం అధికంగా ఉండేవి. నిత్యం దైవ పూజ చేసేవాడు. తుని సమీపంలో పెదతల్లి ఉన్న గోపాలపట్టణంలో సీతమ్మ కొండపై రామలింగేశ్వరాలయంలో కొంతకాలం తపస్సు చేశాడు. తన మిత్రుడు పేరిచర్ల సూర్యనారాయణ రాజుతో కలిసి మన్యం ప్రాంతాలలో పర్యటించాడు. దేవాలయాల్లోను, కొండలపైన, శ్మశానాలలోను రాత్రిపూట ధ్యానం చేసేవాడు. దేవీపూజలు చేసేవాడు. అన్ని కాలాల్లోనూ విడువకుండా శ్రాద్ధకర్మలవంటి సంప్రదాయాలను శ్రద్ధగా పాటించేవాడు

## సి.నా.రె. జయంతి జూలై 29 సేకరణ: సిరి I బి.యస్సీ

సి.నా.రె. గా పేరొందిన సింగిరెడ్డి నారాయణరెడ్డి (జూలై 29, 1931 – జూన్ 12, 2017) తెలుగు కవి , సాహితీవేత్త. తెలుగు సాహిత్యానికి ఆయన చేసిన ఎనలేని సేవలకు గాను అతనికి 1988లో విశ్వంభర కావ్యానికి ప్రతిష్ఠాత్మకమైన జ్ఞానపీఠ పురస్కారం లభించింది. సినారె రాజ్యసభ సభ్యునిగా పనిచేసాడు. తెలుగు చలన చిత్ర రంగంలో అతను రాసిన పాటలు ఎంతో ప్రసిద్ధి చెందాయి.సి.నారాయణరెడ్డి 1931, జూలై 29 (అనగా ప్రజోత్పత్తి సంవత్సరం నిజ ఆషాఢ శుద్ధ పౌర్ణమి రోజు) న కరీంనగర్ జిల్లాలోని మారుమూల గ్రామం హనుమాజీపేట్లో జన్మించాడు. తండ్రి మల్లారెడ్డి రైతు. తల్లి బుచ్చమ్మ గృహిణి. నారాయణ రెడ్డి ప్రాథమిక విద్య గ్రామంలోని వీధిబడిలో సాగింది. బాల్యంలో హరికథలు, జానపదాలు, జంగం కథల వైపు ఆకర్షితుడయ్యాడు. ఉర్దూ మాధ్యమంలో సిరిసిల్లలో మాధ్యమిక విద్య, కరీంనగర్లో ఉన్నత పాఠశాల విద్య అభ్యసించాడు. అప్పట్లో తెలుగు ఒక ఐచ్ఛికాంశాంగానే

ఉండేది. హైదరాబాదు లోని చాదర్‌ఘాట్ కళాశాలలో ఇంటర్మీడియట్ , ఉస్మానియా విశ్వవిద్యాలయంలో బి.ఏ. కూడా ఉర్దూ మాధ్యమంలోనే చదివాడు. ఉస్మానియా విశ్వవిద్యాలయము నుండి తెలుగు సాహిత్యములో పోస్టుగ్రాడ్యుయేట్ డిగ్రీ, డాక్టరేటు డిగ్రీ పొందాడు.

## డా.సి. నారాయణరెడ్డి గురించి ప్రముఖుల ప్రశంసలనుచీకోలు సుందరయ్య ఇలా ఉదహరించాడు

- చేరా – "ఇప్పటి కవుల్లో నారాయణరెడ్డిగారికున్నంత శబ్దస్ఫూర్తి ఉన్నవాళ్లు ఎక్కువ మంది లేరు. శబ్దస్ఫూర్తి అంటే శబ్ద సంపద ప్లస్ స్ఫూర్తి. అంతేకాదు. ఆ శబ్దాలను అతికే శక్తి మహాద్భుతమైనది. శబ్దాలకు రంగు , రుచి, వాసన కలిగించే ఆల్కెమీ ఏదో సినారె దగ్గర ఉండి ఉండాలి. అది అనిర్వాచ్యం. అది పరిశోధనకందదు.
- ఆచార్య జి.వి. సుబ్రహ్మణ్యం – "విశ్వమానవ హృదంతరాళాల్లోని చైతన్య జలపాతాల సవ్వడినీ , విప్లవ జ్వాలల వేడినీ రంగరించి కవితా జగత్తులో మానవతా దృక్పథానికి మనోజ్ఞ రూపాన్ని దిద్దుతున్న శిల్పి సి.నారాయణరెడ్డి. పద్యం నుండి గేయానికి, గేయం నుండి వచనానికీ అభ్యుదయాన్ని సాధిస్తూ పట్టింది బంగారంగా , పలికింది కవిత్వంగా ప్రగతి సాధిస్తున్న కవిచంద్రులు రెడ్డిగారు. మనిషిలోని మమతను , బాధను, కన్నీటినీ, మున్నీటినీ, అంగారాన్నీ, శృంగారాన్నీ, వియోగాన్నీ, విప్లవాన్నీ కవితల్లో కీర్తించడం రెడ్డిగారి మతం"
- సాహితీ చరిత్ర రచయిత డాక్టర్ జి.నాగయ్య – "ప్రణయ కవిత్వమును , చారిత్రక గాథలను రచించి ప్రఖ్యాతులైన సి.నారాయణరెడ్డిగారు పద్యమును, గేయమును చక్కగా నడిపించగల దిట్టలు. ఛందోరహస్యము తెలిసిన నారాయణరెడ్డి ఆధునిక యుగధర్మమున కనుగుణముగా ప్రగతి మార్గములో పయనించి వచన కవిత్వమును నాజూకుగా నడిపించి ఆ ప్రక్రియకు వన్నె చేకూర్చారు. నారాయణరెడ్డి ఏదో ఒక 'ఇజము'నకు కట్టుబడక సమకాలిక సంఘటనలు తనను ప్రేరేపించినపుడు కవిగా స్పందించి చక్కని గేయాలు రచించి వాటిని సంపుటాల కెక్కించాడు... నారాయణరెడ్డి కావ్యాలలో మధ్యతరగతివారి కష్టసుఖాలే ఎక్కువగా కనబడతాయి... *కులమతమ్ముల ఉక్కుదెక్కల , నలిగిపోయెడు మాలలంగని, అల్లనాడే కంటనీరిడినట్టి వెన్నెల మనసు నీయది* అని అతను గురజాడకు కైమోడ్పు ఘటించాడు. *ఆకలి వాకిట కేకలు పెట్టిన, ఆరని బాధల అంచులు ముట్టిన జ్వాలా శిశువుగా వీరుశ్రీశ్రీని అభినందించారు*

వచన కవితా పితామహుడు కుందుర్తి ఆంజనేయులు – "నారాయణరెడ్డి తిలక్‌లాగా రెండంచుల పదును గల కత్తి. కవిత్వంలో అగ్ని చల్లగలరూ, అమృతం కురిపించగలడు.

## "★నూరేళ్ల రావిశాస్త్రి★

సేకరణ: జ్యోత్స్నశ్రీ I బి.యస్సీ సాక్షి సంపాదకీయం జూలై 18, 2022

'తెలుగు బాగా రాయాలంటే ఏం చేయాలి?' అని శ్రీశ్రీని అడిగారట రావిశాస్త్రి.'ఇంగ్లిష్ బాగా చదవండి' అని శ్రీశ్రీ జవాబు.

'ఈ లోకంలో డబ్బ్బు యాపారం తప్ప మరేటి లేదు ప్లీడరు బాబూ ' అంటుందొక క్లయింటు 'మాయ' అనే కథలో. రావిశాస్త్రి బాగా రాయడం ఆమె నుంచి నేర్చుకున్నారేమో. 'మనల్ని ఇలా ఉంచినవాడు దేవుడైతే వాడు దేవుడు కాడు. మనల్ని ఇలా ఉంచింది మనుషులైతే వాళ్లు మనుషులు కాదు ' అంటుంది మరోపాత్ర 'బుచ్చ్చిదం' అనే కథలో. రావిశాస్త్రి బాగా రాయడం ఆమె నుంచీ నేర్చుకుని ఉండొచ్చు. జనుల ఆవేదనకు చెవి వొగ్గితే బలమైన భాష పుడుతుందని తుదకు తెలుసుకున్నారు రావిశాస్త్రి.

'పతితులార భ్రష్టులార బాధాసర్ప దష్టులార ' అని శ్రీశ్రీ అంటే పతితులు ఎందుకు పతితులయ్యారో , భ్రష్టులను ఎవరు భ్రష్టత్వం పట్టించారో , బాధాసర్ప దష్టులు తమను నులిమేస్తున్న పడగలను ఖండించాలంటే ఏ ఎరుకను కలిగించుకోవాలో చెప్పినవారు రావిశాస్త్రి. 'అల్పజీవు'లను తెలుగు కథాపుటలలోకి నడిపించుకొనొచ్చి వారి కథలను , కన్నీటిని, పిరికి నవ్వును, చేతగాని ప్రతిఘటనను, ఒప్పుకోలేని అణచివేతను, గత్యంతరం లేని సర్దుబాటును లోకానికి తెలిపిన

రచయిత రావిశాస్త్రి. 'ఏ పాపం చేయనివారు జైళ్లలోను జైలు బయట మగ్గుతున్నారు' అనుకుని మగ్గిపోతున్న ఈ బతుకుల్లో కాసింతైనా గాలి వీయించడానికి కలాన్ని వీవెనగా చేసుకున్న మహోపకారి రావిశాస్త్రి.

గత కాలాన్ని ఊహించండి. తాత తండ్రులను నమిలేసిన కాలం. కుక్కి మంచాలలోనే కలలన్నీ కూలిపోయిన కాలం. అట్టి కాలంలో ఒక పదహారేళ్ల అమ్మాయి 'జరీ అంచు తెల్లచీర' కావాలనుకుంటే ఆ కనీస కోరికకై పడే శోకం చేసే రోదన రావిశాస్త్రి రాస్తే పాఠకులు ఈనాటికీ మర్చిపోలేదు. ఆ పిల్ల తండ్రి ఎలాగోలా పన్నెండు రూపాయలు తెచ్చి 'అడుగుతున్నావు కదమ్మా... పదా కొందాం' అని వెళితే చూడగానే పోల్చుకునే బీదతనం ఎదుట దుకాణదారు పరిహాసంగా చీర పరిచి ఇరవైకు ఏ మాత్రం తగ్గకపోతే... రావిశాస్త్రి ఎలా ముక్తాయిస్తారు ? 'కుక్కి మంచంలో కూలబడి కూర్చున్న ఈ పదహారేళ్ల ఆడపిల్ల ఏకధారగా వరద వరదగా ఏడుస్తోంది. ఇది మెరుపులేని మబ్బు. ఇది తెరిపి లేని ముసురు. ఇది ఎంతకీ తగ్గని ఎండ. ఇది ఎప్పటికీ తెల్లవారని చీకటి రాత్రి. ఇది గ్రీష్మం. ఇది శిశిరం. ఇది దగ్ధం చేసే దావానలం. ఇది రెక్కల్ని రాల్చేసే నైరాశ్యం. ఒక్కటి... ఒక్కటే సుమండీ... ఒక్క జరీ అంచు తెల్లచీర.

రావిశాస్త్రి కథల్లో కవిత్వం ఉందని వెతికి ఆ కవిత్వాన్ని పుస్తకంగా వెలువరించాడు త్రిపురనేని శ్రీనివాస్. పొయ్యి ముట్టించాలనుకుంటున్నప్పుడు వేగిరానికై కిరోసిన్‌ను కుమ్మరించొచ్చు అనుకున్న రావిశాస్త్రి తన కథల్లో అనూహ్యమైన ప్రతీకలను, ప్రయోగాలను, శ్లేషను, వ్యంగ్యాన్ని, నాటకీయతను, జనుల భాషను , బోధకుని కంఠధ్వనిని ప్రవేశపెట్టి పాఠకులను తనవైపుకు లాక్కున్నారు. తాను ప్లీడరుగా పని చేస్తూ 'న్యాయం' అనే కథలో కోర్టును 'అబద్ధాలకి పాముల పుట్ట' అనగలిగే ధీశాలి. 'కార్నర్ సీటు'ల్లో కూచుని బాధేమిటో తెలుపక హటాత్తుగా ఆత్మహత్య చేసుకునే దీనులను మనలో నశిస్తున్న మంచితనానికి ఆనవాలుగా ఆయన కదూ చూపించినది?

'కండ గలవాడే మనిషోయ్' అని గురజాడ అంటే శారీరక , మానసిక దౌర్బల్యంతో యువత ఏ పనికీ కొరగాకుండా ఉండటాన్ని సహించలేని రావిశాస్త్రి 'వర్షం' కథను రాసి కర్తవ్యోన్ముఖులను చేస్తారు. 'పువ్వులు' కథలోలాగా ఎంత తొక్కినా తెల్లారేసరికి పకపకలాడే బంతిపూల వంటి బీద జనాలదే ఆయన పక్షం. నిత్యం కోర్టుల్లో జూటా ముఖాలను చూసి విసిగిపోయిన రావిశాస్త్రి 'డికెన్స్, గురజాడల రచనలే మంచితనం మీద ఈ మాత్రం అభిమానం పెంచుకునేలా చేశాయి' అని రాసుకున్నారు. గురజాడ దారిలోనే రావిశాస్త్రి కూడా 'మంచి అన్నది పెంచడానికే' తెలుగు కథను నడిపించారు. రావిశాస్త్రి అను రాచకొండ విశ్వనాథశాస్త్రి తెలుగులో స్టార్ స్టేటస్ పొందిన తొలితరం సీరియస్ రచయిత. జనం పక్షాన రాస్తూ కూడా పాఠకాకర్షణ పొందవచ్చు అని నిరూపించారు. కాళీపట్నం , బీనా దేవి, కె.ఎన్.వై.పతంజలి... ఎందరో రచయితలు ఆయన రచనల ప్రభావంతో తోవ తెలుసుకున్నారు. గొంతు వెతుక్కున్నారు. విరసం– రావిశాస్త్రి పరస్పరం వెలుతురు పంచుకోవడం మరో ముఖ్యఘట్టం. 'వేతన శర్మ', 'షోకు పిల్లి', 'పిపీలికం' కథలు అందుకు తార్కాణం.

రాచకొండ విశ్వనాథశాస్త్రి ఉత్తరాంధ్రకో తెలుగు రాష్ట్రాలకో పరిమితమయ్యే రచయిత ఎంత మాత్రం కాదు. రోదన ఉన్న చోటుకంతా బడుగుజీవి బతుకుతున్న తావుకంతా ఆయన కథ చేరగలదు. అదే సమయంలో రావిశాస్త్రి ఎంత 'స్థానికుడు' అంటే ఆయన రచన అనువాదానికి పూర్తిగా లొంగదు. అయినా సరే ఎంత చేర్చగలమో అంత కనీసం భారతీయ పాఠకులకు చేర్చవలసిన 'బాకీ' మనకు ఉంది.జూలై 30– రావిశాస్త్రి శత జయంతి. తెలుగు సాహిత్యానికి సంబంధించి గొప్ప ఉత్సవ సందర్భం. పాఠకులు, అభిమానులు రెండు రాష్ట్రాలలో ఉత్సాహంగా కార్యక్రమాలు చేయనున్నారు. అయితే ఇంతటి గొప్ప రచయితను ఈ సందర్భంగానైనా స్కూళ్లకు కాలేజీలకు చేర్చాల్సిన పని ప్రభుత్వాలది.

'రచయిత ప్రతివాడూ తాను రాస్తున్నది ఏ మంచికి హాని చేస్తున్నదో ఏ చెడుకు ఉపకారం చేస్తున్నదో గమనించుకోవాలి' అన్నాడాయన. ప్రభుత్వం, పాలనా వ్యవస్థ, మీడియా, పౌరులు మొత్తంగా మనుషులు ఏ మంచికి హాని చేయని, ఏ చెడుకు మేలు చేయని సంస్కారంలో సమాజాన్ని ఉంచడమే ఆ మహా రచయితకు నిజమైన నివాళి.

# గుర్రం జాషువా వర్ధంతి జూలై 24

సేకరణ: డి.దయామణి I B.Com
ప్రభుత్వ డిగ్రీ కళాశాల గణపవరం ఏలూరు జిల్లాAP

గుర్రం జాషువా 1895, సెప్టెంబర్ 28 న గుర్రం వీరయ్య , లింగమ్మ దంపతులకు ఆంధ్ర ప్రదేశ్ లోని గుంటూరు జిల్లా వినుకొండ మండలం చాట్రగడ్డపాడులో జన్మించారు. తల్లిదండ్రులు వేరువేరు కులాలకు చెందిన వారు. తండ్రి యాదవులు,తల్లి మాదిగ,తండ్రి పాస్టర్ గా పనిచేసేవాడు. ఈ ఒక్క విషయం చాలు, మూఢాచారాలతో నిండిన సమాజంలో అవమానాలు , ఛీత్కారాలు ఎదుర్కోడానికి. బాల్యం వినుకొండ గ్రామంలో పచ్చని పొలాల మధ్య హాయిగానే సాగింది. చదువుకోడానికి బడిలో చేరిన తరువాత జాషువాకు కష్టాలు మొదలయ్యాయి. ఉపాధ్యాయులు , తోటి పిల్లల నుండి ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నాడు..

అయితే జాషువా ఊరుకొనేవాడు కాదు , తిరగబడేవాడు. అగ్రవర్ణాల పిల్లలు కులం పేరుతో హేళన చేస్తే , తిరగబడి వాళ్ళను కొట్టాడు. 1910లో మేరీని పెళ్ళి చేసుకున్నాడు. మిషనరీ పాఠశాలలో నెలకు మూడు రూపాయల జీతంపై ఉద్యోగం చేసేవాడు. ఆ ఉద్యోగం పోవడంతో రాజమండ్రి వెళ్ళి 1915–16 లలో అక్కడ సినిమా వాచకుడిగా పనిచేసాడు. టాకీ సినిమాలు లేని ఆ రోజుల్లో తెరపై జరుగుతున్న కథకు అనుగుణంగా నేపథ్యంలో కథను , సంభాషణలను చదువుతూ పోవడమే ఈ పని. తరువాత గుంటూరులోని లూథరన్ చర్చి నడుపుతున్న ఉపాధ్యాయ శిక్షణాలయంలో ఉపాధ్యాయుడిగా 10 సంవత్సరాల పాటు పనిచేసాడు. తరువాత 1928 నుండి 1942 వరకు గుంటూరు లోనే ఉన్నత పాఠశాలలో తెలుగు పండితుడిగా పనిచేసాడు. రెండో ప్రపంచ యుద్ధ సమయంలో యుద్ధ ప్రచారకుడిగా కూడా పనిచేసాడు. 1957–59 మధ్య కాలంలో మద్రాసు రేడియో కేంద్రంలో కార్యక్రమ నిర్మాతగా పనిచేసాడు.

ఒకసారి వినుకొండలో జరిగిన ఒక అవధాన సభలో ఆయన పద్యాలు చదివాడు. తక్కువ కులం వాడిని సభలోకి ఎందుకు రానిచ్చారంటూ కొందరు ఆయనను అవమానించారు. ఆయనకు జరిగిన అవమానాలకు ఇది ఒక మచ్చు మాత్రమే. అంటరాని వాడని హిందువులు ఈసడిస్తే, క్రైస్తవుడై ఉండి , హిందూ మత సంబంధ రచనలు చేస్తున్నాడని క్రైస్తవ మతాధిపతులు ఆయన్ను నిరసించారు. ఆయన కుటుంబాన్ని క్రైస్తవ సమాజం నుండి బహిష్కరించారు. క్రమంగా ఆయన నాస్తికత్వం వైపు జరిగాడు.జీవనం కోసం ఎన్నో రకాల ఉద్యోగాలు చేసిన జాషువాకు 1964లో ఆంధ్ర ప్రదేశ్ శాసనమండలిలో సభ్యత్వం లభించింది. 1971 జూలై 24న గుంటూరులో గుర్రం జాషువా మరణించాడు.

నా కవితా వధూటి వదనంబు నెగాదిగాజూచి రూప రే
ఖా కమనీయ వైఖరుల గాంచి, 'భళీ భళీ ' యన్నవాడే ' మీ
రేకుల ' మన్న ప్రశ్న వెలయించి చివుక్కున లేచిపోవుచో
బాకున క్రుమ్మినట్లుగును పార్థివ చంద్ర; వచింప సిగ్గగున్ '

## 'తాతకో నూలుపోగు' కవితో కాసేపు ముఖా ముఖి

## డా. బండారు ప్రసాదమూర్తి 25. జులై 2022



మూడు దశాబ్దాలకు పైగా అసమాన ప్రతిభతో..అరుదైన అక్షర చాతుర్యంతో కవన కర్మాగారంలో పరిశ్రమిస్తున్న కవి కార్మికుడు డా.ప్రసాదమూర్తి. పుట్టిన ఊరు ఆంధ్రప్రదేశ్ లోని పశ్చిమగోదావరి జిల్లా నిడమర్రు గ్రామం. తల్లదండ్రులు బండారు సత్యనారాయణ, దుర్గాంబ. వస్తుత: కవి అని కొనియాడబడే ప్రసాదమూర్తి కవిత్వానికి ఎల్లలెరుగని మానవుడే వస్తువు. అసాధారణ వాక్య నిర్మాణం, నిత్యనూతన శైలీ శిల్ప చాతుర్యం ఈయన కవిత్వానికి అపురూప అలంకారాలు.

ఏ కాలంలో ఏ సందర్భంలో ఏం రాయాలో గుర్తెరిగిన వాడే కవి అని చెప్పడానికి ప్రసాదమూర్తి కవితా ప్రస్థానమే ఉదాహరణ. కాలం ఇచ్చిన పిలుపునే గుండె తులపుపై అతికించుకుని అక్షరమై జ్వలించి..ధ్వనించి..ప్రవహిస్తున్న కవి ప్రసాదమూర్తి. 1999లో "కలనేత" కవితా సంపుటితో తెలుగు కవితా ప్రవాహంలో కొత్త కెరటమై అడుగు పెట్టారు. 2007 లో "మాట్లాడుకోవాలి" అనే రెండో కవితా సంపుటి, 2010లో "నాన్న చెట్టు" 2014లో "పూలండోయ్ పూలు", 2016లో "చేనుగట్టు పియానో" 2018లో '' దేశం లేని ప్రజలు'' కవితా సపుటాలు, 2019లో '' ప్రసాదమూర్తి కవిత్వం'' (సెలక్టెడ్ పోయెమ్స్), '' సగం పిట్ట'' కథా సంపుటి, '' ప్రసాదసముద్రం'' ( ప్రసాదమూర్తి కవిత్వంపై ప్రముఖుల వ్యాసాలు ) పుస్తకాలను వెలువరించారు. "ఒక దశాబ్దాన్ని కుదిపేసిన దళిత కవిత్వం" అనే ఈయన పరిశోధనా గ్రంథం 2017లో పుస్తకంగా వెలువడింది.

2021 డిసెంబర్ లో ఇటీవల అమ్మ నాన్న ఒక సైకిల్ అనే కవితా సంపుటిని, తన పెంపుడు శునకం మీద గోల్డీ పద్యాలు అనే కంద పద్య కావ్యాన్ని వెలువరించారు. వస్తువేదైనా దాన్ని అలవోకగా కవిత చేసే నేర్పరితనం ఏ సిద్ధాంతాల తాళ్ళతోనూ ఈ కవిని కట్టిపడేయడానికి వీలు లేకుండా చేసింది. ఈ కవి రక్తంలో కదలాడే నీడలు మనుషులే. వాటి పరిమళాలే..పలకరింపులే..పలవరింతలే ఈయన కవితలు.

నూతలపాటి గంగాధరం పురస్కారం, సోమసుందర్ సాహితీ పురస్కారం,శాంతినారాయణ పురస్కారం, ఫ్రీవర్స్ ఫ్రంట్ అవార్డు, ఉమ్మడిశెట్టి సాహితీ పురస్కారం, స్మైల్ సాహితీ పురస్కారం, రొట్టమాకు రేవు అవార్డు, సాహితీ మాణిక్యం అవార్డు లాంటి ఎన్నో ప్రతిష్ఠాత్మక అవార్డులు అందుకున్నారు. 2012 లో ఢిల్లీ తెలుగు అకాడెమీ ప్రతిష్టాత్మక అవార్డును అందుకున్నారు.2008లో శ్రీశ్రీ పై నిర్మించిన డాక్యుమెంటరీకి గాను ఈయన ఒక బంగారు నంది, ఒక తామ్ర నంది అవార్డులు అందుకున్నారు.కవి సెల్ నెం. 8499866699 ఇ మెయిల్pramubandaru@gmail.com

'తొలకరి' అనే ఈ మాగజైన్ ను డా. బండారు ప్రసాద మూర్తి చేతుల మీదుగా జూలై – 2022 కాపీని ఆవిష్కరించడం జరిగింది . కళాశాల ఇంచర్జ్ ప్రిన్సిపల్ శ్రీ పి.మధురాజు గారు,IQAC కో ఆర్డినేటర్ డా.టి.అక్కిరాజు గారు, డా. గుండ్లూరు వెంకటరమణ , డా. ఎస్.గోపాలయ్య గారు శ్రీ పి. రామచంద్రుడు గారు విద్యార్థిని విద్యా ర్థులు అందరూ పాల్గొన్నారు.






అల్లూరి సీతారామరాజు జయంతి జులై 4 కవికోకిల గుర్రంజాషువా వర్ధంతి జూలై ౨౪





మహాకవి సినారె జయంతి జూలై ౨౯

రావి శాస్త్రి జయంతి జులై ౩౦